APTEL/2008/28200

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

హైదరాబాద్ : గత ఏడాది తో పోలిస్తే మూడు గంటల ముందే నిమర్జన ప్రక్రియ పూర్తి అయింది. బుధవారం ఉదయానికి అన్ని ట్రాఫిక్ జంక్షన్ లు క్లియర్ అయ్యాయని హైదరాబాద్ పోలీసు కమిషనర్ సి వి అనంద్ వెల్లడించారు.బుధవారం అయన ట్యాంక్ బండ్ పై మీడియాతో మాట్లాడారు. సీపీ మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారం నిమర్జనం పూర్తి చేసాం. నెక్లెస్ రోడ్ అలాగే ఐమాక్ వద్ద గ్రౌండ్స్ లో విగ్రహాలను పార్కింగ్ ఏర్పాటు చేసి సాధారణ ప్రజలకు రూట్ క్లియర్ చేసాం. ఖైరతాబాద్ గణేష్ నిమర్జనం అనుకున్న సమయానికి పూర్తి అయింది. ఈ నిమర్జన ప్రక్రియ లో పాల్గొన్న ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది కి ధన్యవాదాలని అన్నారు.రాత్రి 10:30 కి ఓల్డ్ సిటీ లో వినాయక విగ్రహాల నిమర్జనం పూర్తి అయినాయి. ఈరోజు వర్కింగ్ డే ప్రజలకి సహకరించాలి.


# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చడమే మోడీ లక్ష్యం

హైదరాబాద్ సెప్టెంబర్ 18 : దేశంలో అన్ని సామాజికవర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చడమే లక్ష్యంగా మోడీ వంద రోజుల పాలన పూర్తి చేసుకున్నదని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.బుదవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కార్మిక, కర్షక, శ్రామికుల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ వెళ్తోందని,.మహిళల సాధికారత కోసం మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు..75 ఏళ్ల పైబడిన ఆరు కోట్ల మందికి హెల్త్ కార్డులు ప్రొవైడ్ చేశారు.పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఈకో సిస్టాన్ని అభివృద్ధి చేస్తున్నారు.మ్యాన్ ఫ్యాక్చర్ హబ్ గా ఇండియా వేగంగా దేశం అభివృద్ధి చెందుతోంది.ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక దేశంగా భారత్ నిలబడబోతోండాంటే అది ప్రదాన మంత్రో నరేంద్ర మోడీ కృషి పట్టుదల అన్నారు.

సంపుటి: 16 సంచిక : 123 కరీంనగర్ గురువారం, సెప్టెంబరు 19, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

## జమ్మూ కాశ్మీర్‌లో పోలింగ్ ప్రశాంతం.. సా. 5 గంటల వరకు 58.19% ఓటింగ్



జమ్మూ కశ్మీర్ : జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు 58.19 శాతం ఓటింగ్ నమోదైంది. ఇప్పటికీ చాలా పోలింగ్ బూత్‌ల వెలుపల ఓటర్లు పెద్ద సంఖ్యలో బారులు తీరి ఉన్నారు. రెండో దశ పోలింగ్ సెప్టెంబర్ 25న జరగనుంది. అత్యధిక ఓటింగ్ కిష్త్వార్ జిల్లాలో 77.23%, అత్యల్పంగా పుల్వామాలో 43.87% పోలింగ్ నమోదైంది. ఈరోజు 23.27 లక్షల మంది ఓటర్లు ఓటు వేయాల్సి ఉంది. జమ్మూకశ్మీర్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికలపై ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. బూత్‌ల వద్ద పెద్ద ఎత్తున ఓటర్లు బారులు తీరారు. ఇందులో పురుషులు, మహిళలు, యువకులు, వృద్ధులు, వికలాంగులు ఉన్నారు. ఆర్టికల్ 370ని తొలగించిన తర్వాత కేంద్ర పాలిత ప్రాంతంలో ఇది మొదటి ఎన్నికలు. గత అసెంబ్లీ ఎన్నికలు 2014లో జరిగాయి. పీడీపీ అభ్యర్థి, పార్టీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ బిజ్‌బిహారా అసెంబ్లీ స్థానం నుంచి ఓటు వేశారు. కిష్త్వార్ బీజేపీ అభ్యర్థి షగున్ పరిహార్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు చేయూత

# ఎస్సీ, ఎస్టీలకు భారీగా ప్రోత్సహకాలు



హైదరాబాద్ సెప్టెంబర్ 18 : బుధవారం నగరంలో ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. మాదాపూర్ శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఈ పాలసీని సీఎం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ప్రపంచదేశాలతో పోటీ పడుతున్నామంటే మాజీ ప్రధాన మంత్రులు పీవీ, మన్మోహన్ సింగ్ లు తీసుకొచ్చిన సంస్కరణలేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీవీ ప్రధాని అయ్యాక పారిశ్రామిక విధానంలో మార్పులు తెచ్చారని కొనియాడారు.సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు సృష్టించేందుకే ఈ పాలసీని తెచ్చినట్లు ఆయన చెప్పారు. సరసమైన ధరలకు భూమిని అందించడం, ఆర్థిక వనరులను అందుబాటులో ఉంచడం, ముడి పదార్థాల లభ్యతను అందుబాటులో ఉంచడం, నైపుణ్యం గల కార్మికుల లభ్యత మెరుగు పరచడం, నూతన సాంకేతికతను ప్రోత్సహించడం, మార్కెట్ లతో అనుసంధానత మెరుగుపరచడం వంటి అంశాలతో ఎంఎస్ఎంఈలకు దన్నుగా నిలవబోతున్నట్లు అయన పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామికి పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, అలాగే ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య 10పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం నిర్మించబోతున్నదని తెలిపారు. పాలసీ లేకుండా ఏ ప్రభుత్వమూ నడవదని.. తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకే ఈ పాలసీని తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఇన్సెంటివ్ హామీలను తాము నెరవేరుస్తామని సిఎం చెప్పారు.. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ అధికారులు, పరిశ్రమల శాఖకు సంబంధించిన 22 అసోసియేషన్స్ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. సొంత ఉపాధి కేంద్రం పెట్టుకోవాలనేది యువతకు కల. సాంకేతిక ప్రపంచంలో స్టార్టప్ లు పెట్టుకోవడం ఎలాగో.. తయారీ రంగంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు అలా పెట్టుకుని సొంత కాళ్లపై నిలబడి.. మరో పది మందికి ఉపాధి కల్పించాలని పట్టుదలతో శ్రమించేవారు ఉంటారు. ఇలాంటి వారికి ప్రోత్సాహం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రత్యేకంగా ఈ సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పాలసీని ప్రకటించింది. శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ పాలసీని విడుదల చేసి తమ ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఇరవై పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయాలనుకుంటోంది. అందులో ఇరవై శాతం ప్లాట్లను చిన్న పరిశ్రమల కోసం రిజర్వ్ చేస్తారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్.. రీజనల్ రింగ్ రోడ్ మధ్య ప్రభుత్వం పది పారిశ్రామిక పార్కులను నిర్మించబోతోంది. వీటిలో ఐదు ప్రత్యేకంగా సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమల కోసమే కేటాయిస్తారు. ప్రతి పారిశ్రమిక పార్కులో మహిళలకు ఐదు శాతం.. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు పదిహేను శాతం ప్లాట్లు రిజర్వ్ చేస్తారు. ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమలను ప్రత్యేకంగా కసరత్తు చేసి గుర్తించింది. మొత్తంగా ఆరు సమస్యలను గుర్తించింది. భూమి , మూలధనం, ముడిపదార్థాలు, శ్రామిక శక్తి, సాంకేతిక సౌలభ్యత, మార్కెట్‌తో అనుసంధానం వంటి సమస్యల వల్ల సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు సవాళ్లుగా ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది.

# జమిలీ ఎన్నికల దిశగా అడుగులు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 : జమిలీ ఎన్నికలు నిర్వహించాలన్న పట్టుదలతో ఉన్న కేంద్రం మరో ముందడుగు వేసింది. ఈ అంశంపై గతంలో నియమించిన మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కమిటీ నివేదికను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నివేదికను గతంలో రాష్ట్రపతికి కోవింద్ సమర్పించారు. ఇందులో వన్ నేషన్, వన్ ఎలక్షన్ విధానాలకు అనుకూలంగా సిఫారసులు చేశారు. తర్వాత పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశంపై బిల్లు పెట్టి ఆమోదింప చేసుకుంటే.. తర్వాత నుంచి జమిలీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. కోవింద్ కమిటీ జమిలీ ఎన్నికలకు అనుకూలంగా కీలక సిఫారసులు చేసినట్లుగా తెలుస్తోంది. కమిటీ ప్రాథమిక నివేదికను మార్చి 15న నివేదికను సమర్పించింది. మూడో సారి అధికారం చేపట్టగానే ప్రధాని మోదీ నూతన ప్రభుత్వానికి నిర్దేశించిన తొలి 100 రోజుల ఎజెండాలో ఇది కూడా భాగమేనని ప్రకటించారు. ఆ ప్రకారం వందరోజుల పాలన ముగుస్తున్న సమయంలో ఈ కమిటీ నివేదికకు ఆమోద ముద్ర వేశారు. ముందుగా లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, అవి పూర్తయిన 100 రోజుల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోవింద్ కమిటి సిఫారసు చేసినట్లుగా తెలుస్తోంది. అయితే ఈ జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణల చేయాల్సి ఉంటుందని రాజ్యాగం నిపుణులు చెబుతున్నారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, పంచాయతీలు, మునిసిపాలిటీలకు ఏకకాల ఎన్నికలు , ఏకకాల ఎన్నికల సుస్థిరత , కామన్ ఎలక్టోరల్ రోల్ కు సంబంధించిన అంశాలతో రాజ్యాంగసవరణ చేయాల్సి ఉంటుంది. జమిలీ ఎన్నికల కోసం అసెంబ్లీల కాల పరిమితి మూడు లేదా ఆరు నెలల కాలవ్యవధిని కుదించాల్సిన లేదా పెంచాల్సిన రాష్ట్రాలు ఉంటాయి. అలాగే ఏ కారణంతో అయినా ప్రభుత్వం పడిపోతే మిగిలినకాలానికి మాత్రమే ఎన్నికలు నిర్వహించేలా సవరణ చేయాల్సి ఉంది. అయితే జమిలీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రాంతీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఉభయసభల్లో ఎన్డీఏకు సాధారణ మెజార్టీనే ఉన్నందున.. రాజ్యాంగ సవరణలు సాధ్యం కాదన్న వాదన వినిపిస్తోంది. ఈ విషయంలో కేంద్రం ఎలాంటి వ్యూహం పాటిస్తుందో కానీ.. రాజ్యాంగసవరణ చేయాల్సిన పరిస్థితి వస్తే.. పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టినప్పటికీ అది కోల్డ్ స్టోరేజీకి వెళ్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే గతంలో మెజార్టీ పార్టీలు సానుకూలత వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ పార్టీతో చర్చలు జరిపి ఏకాభిప్రాయం సాధిస్తే బిల్లు పాసవడం సులభమేనని చెబుతున్నారు.

## కొరియోగ్రఫర్ జానీ మాస్టర్ మెడకు బిగుస్తున్న ఉచ్చు

హైదరాబాద్ సెప్టెంబర్ 18 : డ్యాన్సర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో కొరియోగ్రఫర్ జానీ మాస్టర్‌పై ఐపీసీ సెక్షన్ 376, 506, 323(2) కింద కేసులు నమోదైన తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా నార్సింగి పోలీసులు బాధితురాలి నుంచి ఇప్పటికే స్టేట్ మెంట్ కూడా తీసుకున్నారు. కాగా పోలీసులు జానీ మాస్టర్ కోసం గాలింపు ముమ్మరం చేశారు. జానీ మాస్టర్ నెల్లూరులో ఉన్నాడన్న సమాచారంతో అక్కడి పోలీసులతో నార్సింగి పోలీసులు సంప్రదింపులు జరుపుతున్నారని తెలుస్తోంది. పోలీసులు జానీ మాస్టర్‌కు నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. తాజాగా ఈ కేసులో బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మరిన్ని ఆధారాలు సేకరించడంలో భాగంగా పోలీసులు ఇవాళ బాధితురాలి ఇంటికి మరోసారి వెళ్లారు.. నార్సింగి పోలీసులు బాధితురాలి ఇంట్లోనే 3 గంటల పాటు విచారించి వివరాలు సేకరించగా.. జానీ మాస్టర్‌పై బాధితురాలు సంచలన విషయాలు బయట పెట్టింది.

# పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలి : హైకోర్టు



హైదరాబాద్, సెప్టెంబర్ 19 : అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయాలని తెలంగాణ హైకోర్టు అధికారులను ఆదేశించింది. నల్గొండలోని ఆఫీస్‌ను పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలని స్పష్టం చేసింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ ఆఫీస్‌ను రెగ్యులరైజ్ చేసేలా అధికారులను ఆదేశించాలన్న పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అనుమతి తీసుకోకుండా ఆఫీస్ కట్టి... ఇప్పుడు రెగ్యులరైజ్ చేయాలని అడగడం ఏంటని ప్రశ్నించింది. అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన ఆఫీస్‌ను 15 రోజుల్లో కూల్చేయాలని స్పష్టం చేసింది. దీంతోపాటు దానికి అయ్యే ఖర్చును నష్టపరిహారం రూపంలో లక్షరూపాయలను బీఆర్ఎస్ పార్టీ చెల్లించాలని తేల్చి చెప్పింది. . అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణం పూర్తి చేసింది. దీనిపై మున్సిపల్ అధికారులు నోటీసు జారీ చేశారు. 99 ఏళ్ల పాటు ఆ భూమిని లీజుకు తీసుకుంది. ఏడాదికి గజానికి వంద రూపాయల ఒప్పందం కుదుర్చుకుందిఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. బీఆర్ఎస్ ఆఫీసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పార్టీ ఆఫీసును కట్టారని, దానిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అధికారులు నోటీసులు జారీ చేసింది. దాన్ని సవాల్ చేస్తూ క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించాలని హైకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్ పార్టీ. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించి 15 రోజుల్లోగా పార్టీ కార్యాలయాన్ని కూల్చివేయాలని ఆదేశాలు ఇచ్చింది.ఆఫీసు కట్టి ఐదేళ్లుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇప్పుడు రెగ్యులరైజ్ చేయడానికి అనుమతులు ఏంటని ప్రశ్నించింది. ఇరువర్గాల మధ్య వాదోపవాదనలు చోటు చేసుకున్నాయి. ఈ విషయాన్ని ఎందుకు వివాదం చేస్తున్నారో తెలీదన్నారు.ప్రభుత్వం వేసిన కౌంటర్‌లో మున్సిపల్ శాఖ అధికారుల నుంచి ఎలాంటి పర్మీషన్ తీసుకోలేదని ప్రస్తావించారు. అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని కాకుండా, పక్కనున్న కొంతమంది వ్యక్తుల భూములను సైతం తీసుకున్నారని పేర్కొంది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, చివరకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. బహిరంగ మార్కెట్‌లో ఆ భూమి విలువ అక్షరాలు 100 కోట్లు రూపాయలుగా ఉంటుందని ఓ అంచనా.

## ప్రజాస్వామ్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం సాధ్యం కాదు : కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే

న్యూ డిల్లీ సెప్టెంబర్ 18 : జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. జమిలి ఎన్నికలపై కోవింద్ కమిటీ సమర్పించిన నివేదికకు కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదముద్ర వేసింది. ఒకే దేశం ఒకే ఎన్నికపై కోవింద్ కమిటీ సిఫార్సులకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ఖర్గే మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయంతో తాము విభేదిస్తున్నామని, ప్రజాస్వామ్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం పనిచేయదని స్పష్టం చేశారు.మన ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే అవసరమైనప్పుడు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఖర్గే పేర్కొన్నారు. కాగా, వన్ నేషన్-వన్ ఎలక్షన్ ప్రక్రియకు ఇవాళ కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ అందజేసిన రిపోర్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ఎట్టి పరిస్థితుల్లోనైనా జమిలి ఎన్నికలు నిర్వహించి తీరుతామని ఇటీవల కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్న విషయం తెలిసిందే.రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ వన్ నేషన్-వన్ ఎలక్షన్ ప్రతిపాదన చేసింది. సెప్టెంబర్‌లో ఆ ప్యానెల్ ఏర్పాటైంది. లోక్‌సభ ఎన్నికలకు ముందే కోవింద్ ప్యానెల్ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. న్యాయశాఖ ఆ రిపోర్టును ఇవాళ కేంద్ర క్యాబినెట్ ముందు ప్రవేశపెట్టింది. వంద రోజుల మోదీ సర్కార్ పాలన సందర్భంగా ఈ రిపోర్టును ముందుకు తీసుకువచ్చారు.

# ఒకే వేదికపైకి అటు రేవంత్ రెడ్డి.. ఇటు కేటీఆర్



కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్.. మాటల తూటాలు ఎలా పేలుతాయో మనం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. వార్ వన్ సైడ్ కాదు.. టూ సైడ్.. అనేలా ఉంటాయి.. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సవాళ్లు ఎలా ఉంటాయో ఇంకా చెప్పాల్సిన పనే ఉండదు.. ప్రస్తుతం వాళ్లిద్దరి మధ్యనే మాటల యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది.. ఏ విషయం పైనేనా.. వాళ్లిద్దరూ హోరాహోరీగా సవాళ్లు చేసుకుంటుంటారు.. ప్రస్తుతం కేటీఆర్, రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఒకరిపై ఒకరు విపరీతమైన భాషలో విరుచుపడుతున్నారు. ప్రతిరోజు ఇద్దరి మధ్య ట్వీట్ల వార్ కూడా నడుస్తుంది. అసెంబ్లీలోనూ అదే కొట్లాట.. రాజకీయంగానే అదే పొట్లాట.. రాజకీయంగా రెండు విభిన్న పార్టీలు రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు.. ఇటు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, అటు ప్రతిపక్ష పార్టీ నేతగా కేటీఆర్.. డైలీ ఏదో ఒక విషయంపై స్పందిస్తుంటారు. గతంలో కంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇద్దరి మధ్య తీవ్ర రాజకీయ యుద్ధం నడుస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు ఇద్దరూ.. ఒకే వేదికను పంచుకోనున్నారు. ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది. అదేంటి..? ఇద్దరూ ఒకే వేదికపై వస్తారా..? ఈ క్రమంలో ఇద్దరూ పలకరించుకుంటారా? ఒకరికొకరు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటారా? అనేది అందరిలోనూ ఆసక్తి రేపుతోంది.. అయితే.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసిఆర్ ఆసుపత్రిలో ఉండగా వెళ్లి పరామర్శించారు. ఆ సందర్భంలో కేటీఆర్ స్వయంగా ఆసుపత్రిలో దగ్గరుండి తీసుకెళ్లారు. ఇద్దరు ఆప్యాయంగానే మాట్లాడుకున్నారు. కానీ అప్పటికి ఇప్పటికీ పరిస్థితి వేరు.. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష పార్టీ సీపీఎం నిర్వహించే సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో ఇద్దరూ వేదికపై కనిపించనున్నారు. సెప్టెంబర్ 21న వామపక్ష దిగ్గజం, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ సీతారాం ఏచూరి సంస్మరణ సభ ఉంది.

# తెలంగాణ నుండి ఫోకస్

తెలుగు దినపత్రిక

గురువారం, సెప్టెంబరు 19, 2024


## అరవింద్ కేజ్రీవాల్ మాస్టర్ స్ట్రోక్

అరవింద్ కేజ్రీవాల్ పాలిటిక్స్ ఆలోచనలకు అందవు. రాజకీయాల్లో మన తదుపరి అడుగును ప్రత్యర్థి ఊహించడానికి ఆస్కారం ఉంటుంది. కానీ, అరవింద్ కేజ్రీవాల్.. తన క్రేజీ డెసిషన్స్‌తో ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తాడు. ఢిల్లీలో 2013లో అధికారాన్ని చేపట్టాల్సిన బీజేపీని ప్రతిపక్షానికి పరిమితం చేసిన ఆమ్ ఆద్మీ ఈ అరవింద్ కేజ్రీవాల్. దశాబ్దకాలం కాచుక్కూచున్న బీజేపీకి.. ఈ సారి కూడా అధికారాన్ని అందని ద్రాక్ష చేసేలా నిర్ణయాన్ని ప్రకటించాడు. ఒక వైపు లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాలు, సుదీర్ఘ పాలన వల్ల సహజంగా ఏర్పడే ప్రభుత్వ వ్యతిరేకత, ప్రతిపక్ష బీజేపీ చేసే బలమైన ఆరోపణలు, మరో వైపు లిక్కర్ కేసు ఉచ్చు.. ఇలా అన్నీ రౌండప్ చేస్తున్న వేళ అరవింద్ కేజ్రీవాల్ నిజంగానే మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారు. ఈ స్ట్రోక్‌తో ప్రతిపక్షానికి మైండ్ బ్లాంక్ అయిందని చెప్పొచ్చు.బీజేపీకి ఇలా స్ట్రోక్‌లు ఇవ్వడం అరవింద్ కేజ్రీవాల్‌కు ఇది కొత్తకాదు. 2013 నుంచి బీజేపీని ముప్పుతిప్పలు పెడుతున్నాడు. అవినీతికి వ్యతిరేక పోరాటాన్ని తన రాజకీయ రంగ ప్రవేశానికి సిద్ధం చేసుకున్న అరవింద్ కేజ్రీవాల్.. నెత్తికి మఫ్లర్, కాళ్లకు స్లిప్పర్లు వేసుకుని, సాధారణమైన డ్రెస్సులో అంతే సామాన్యమైన వ్యవహారంతో ప్రజలకు చేరువయ్యాడు. తాను నిజంగానే ఆమ్ ఆద్మీని అన్ని విధాలా చాటిచెప్పాడు. ఆమ్ ఆద్మీ పార్టీని స్థాపించాడు.2013 వరకు 15 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో అప్రతిహతంగా అధికారాన్ని చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై నెలకొన్న ప్రజా వ్యతిరేకతను సమర్థవంతంగా క్యాప్చర్ చేసే పనిలో బీజేపీ ఉన్నది. 2013లో తమకే అధికారమన్న ధీమాతో పని చేసింది. కానీ, ఇంతలో అరవింద్ కేజ్రీవాల్ సుడిగాలిలా అడ్డుతగిలాడు. తన పార్టీని విశ్వసించి అధికారాన్ని ఇవ్వాలని, బీజేపీతో, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోబోనని తన పిల్లలపై ఒట్టు పెట్టాడు. కాంగ్రెస్ ఘోరంగా తుడిచిపెట్టుకుపోగా.. ఢిల్లీలోని 70 సీట్లల్లో బీజేపీ 31 సీట్లు, ఆప్ 28 సీట్లు గెలుచుకుంది. హంగ్ తీర్పు రావడంతో బీజేపీ లెఫ్టినెంట్ గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటు పిలుపును నిరాకరించింది. మరోవైపు ఆప్ తన మార్క్ పాలిటిక్స్ కంటిన్యూ చేసింది. 30 డిమాండ్లను రిలీజ్ చేసింది. ఏడు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ పార్టీ ఆ డిమాండ్లను యాక్సెప్ట్ చేయడంతో అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టాడు.కానీ, 49 రోజులకే 2014 ఫిబ్రవరిలో సీఎంగా రిజైన్ చేశాడు. కాంగ్రెస్, బీజేపీలు వాటి అవినీతి విధానాలతో తమ పాలనలో అవాంతరాలు సృష్టిస్తున్నాయని ఆరోపించాడు. అప్పటికీ ఢిల్లీలో బీజేపీకి ఎక్కువ ఆదరణ ఉన్నదని, 2014లో తొలినాళ్లలోనే ఎన్నికలు జరిగి ఉంటే కచ్చితంగా బీజేపీ గెలిచేదనే అభిప్రాయాలు వచ్చాయి. ఈ క్రమంలో 2014 అక్టోబర్‌లో కేజ్రీవాల్ ఓ ట్వీట్ వదిలాడు. ఎన్నికలంటే బీజేపీ పరుగు పెడుతున్నదని, ఓడిపోతామనే భయం ఆ పార్టీని పట్టిపీడుస్తున్నదని కామెంట్ చేశాడు. ఆప్ ప్రతినిధులు ఈ వాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఫలితంగా ప్రజల్లో బీజేపీ కంటే ఆప్ బలంగా ఉన్నదనే అభిప్రాయం వెల్లింది. ప్రజల తీర్పును కాలరాసి రాజీనామా చేశాడని బీజేపీ ఆరోపణలకు పదునుపెట్టగా క్షమాపణలు చెబుతూ ప్రజల్లోకి వెళ్లాడు కేజ్రీవాల్. తనకు మరో అవకాశం ఇవ్వాలని వేడుకున్నాడు.అప్పుడు 70 సీట్లల్లో 67 సీట్లు ఇచ్చి ఆప్‌ను ప్రజలు గెలిపించారు. ఇక 2020 ఫిబ్రవరిలో కేజ్రీవాల్ మూడోసారి అధికారాన్ని(63 సీట్లతో) చేపట్టాడు. ఈ సారి ఆప్ పై లిక్కర్ కేసు వంటి తీవ్ర ఆరోపణలు వచ్చాయి. అవినీతిపై పోరాటంతో పుట్టిన ఆప్ అవినీతి పార్టీ అనే ప్రచారాన్ని బీజేపీ బలంగా చేస్తున్నది. ఆమ్ ఆద్మీ అని చెప్పుకునే కేజ్రీవాల్.. ఢిల్లీలో విలాసవంతంగా నిర్మించిన భవంతిలో ఉంటున్నారని ఆరోపిస్తున్నది. అవినీతి కేసులో కేజ్రీవాల్ జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. తొలిసారి జైలుకెళ్లిన సీఎం ఈయనే. ఈ సారి తమ గెలుపును ఆపేవారే లేరని బీజేపీ ధీమాగా ఉన్నది. కానీ, అరవింద్ కేజ్రీవాల్ అంటే అంత సింపుల్ కాదు కదా!జార్ఖండ్‌లోనూ హేమంత్ సోరెన్ జైలుకు వెళ్లే పరిస్థితులు వచ్చినప్పుడు సీఎం పదవికి రాజీనామా చేశాడు. అరవింద్ కేజ్రీవాల్ కూడా అలాగే రాజీనామా చేస్తాడని బీజేపీ ఆశించింది. కానీ, అవసరమైతే జైలు నుంచే పాలన చేస్తానని, రాజీనామా చేసే ప్రసక్తే లేదని అరవింద్ కేజ్రీవాల్ తేల్చేశాడు. బీజేపీ ఎంత ఒత్తిడి తెచ్చినా తట్టుకుని రాజీనామా చేయలేదు. సుప్రీంకోర్టు తీర్పుతో బయటికి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్.. రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించి అందరి అంచనాలను తలకిందులు చేశాడు. తనపై అవినీతి కేసును ప్రజా కోర్టులో తేల్చుకుంటానని, ప్రజలు ఇచ్చే తీర్పు.. ఈ లిక్కర్ కేసు మరకను తుడిచివేస్తుందని చెప్పాడు. ఇది ప్రతిపక్షానికి దిమ్మదిరిగే షాక్. అరవింద్ కేజ్రీవాల్‌పై పొలిటికల్‌గా ఎలా దాడి చేయాలా? అనే ఆలోచనలో పడిపోయింది అపోజిషన్.ఇప్పుడు అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవి నుంచి తప్పుకుంటాడు. ఒక ఎమ్మెల్యేగా ఈ కేసుపై పోరాడుతాడు. దీంతో రాహుల్, సోనియాపై బీజేపీ విరుచుకుపడినట్టుగా బెయిల్ సీఎం లాంటి పంచ్‌లు విసరలేదు.

# ఈ ఏడాదీ ఏం మారలే!

## తాత్కాలిక షెడ్లలోనే వైద్య తరగతులు

## ఇంకా పిల్లర్ల దశలోనే భవనం పనులు

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం



జనగామ, సెప్టెంబరు 18 : ఈ ఏడాది జనగామ మెడికల్ కాలేజీ నిర్మాణ పనుల్లో ఏ మార్పు లేదు. ఆగుతూ సాగుతూ జరుగుతుండ టంతో తాత్కాలిక షెడ్లలోనే తరగతులు నిర్వహించా ల్సిన దుస్థితి. పనులు వేగవంతం చేయడంలో అధికారులు అలసత్వం వీడడం లేదు. కాలేజీ నిర్మాణ పనులు మొదలుపెట్టి ఏడాది అవుతున్నా ఇంకా పిల్లర్ల దశలోనే ఉన్నాయి. జనగామ మెడికల్ కాలేజీని ఎన్ఎంసీ గత ఏడాది 100 సీట్లతో అనుమతిని ఇచ్చింది. దీంతో గత సెప్టెంబరు 15న అప్పటి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా మెడికల్ కాలేజీని వర్చువల్‌గా ప్రారంభించారు. ఎన్ఎంసీ అనుమతి ఇవ్వడంతో రూ. 20 కోట్లతో తాత్కాలికంగా షెడ్ల నిర్మాణం చేపట్టి తరగతులను ప్రారంభించారు. అదే క్రమంలో శాశ్వత భవనాల నిర్మాణాలను ప్రారంభించారు. కాగా.. కాలేజీ ప్రారంభమై మొదటి సంవత్సరం ముగుస్తున్నా శాశ్వత భవనాల నిర్మాణం మా త్రం పూర్తి కాలేదు. దీంతో రెండో ఏడాది విద్యార్థులు, త్వరలో కౌన్సిలింగ్ ద్వారా రాబోయే మొదటి సంవత్సరం విద్యార్థులకు గతేడాది మాదిరిగానే తాత్కాలిక షెడ్లలోనే తరగతులు నిర్వహించనున్నారు. జనగామ మెడికల్ కాలేజీ, విద్యార్థుల హాస్టళ్ల భవనాల నిర్మాణాలను రూ. 190 కోట్లతో చేపట్టారు. జిల్లాకేంద్రంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న 18.23 ఎకరాల హౌజింగ్ బోర్డు స్థలాన్ని మెడికల్ కాలేజీ కోసం అప్పటి ప్రభుత్వం కేటాయించింది. పనులు ప్రారంభమై దాదాపు ఏడాది గడుస్తున్నా పనులు మాత్రం ఇంకా పిల్లర్ల దశలోనే ఉన్నాయి. జనగామ మెడికల్ కాలేజీలో సెకండియర్ నిర్వహణకు మరో 100 సీట్ల కు అనుమతినిస్తూ మే నెలలో నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసీ) నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా అక్టోబరు నెలలో ఎంబీబీఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తయి మొదటి సంవత్సరం విద్యార్థులు రానున్నారు. దీనికి మరో రెండు నెలలు మాత్రమే సమయం ఉంది. ఈ లోగా పనులు పూర్తయ్యే అవకాశం కనిపించడం లేదు. దీంతో ఈ ఏడాది శాశ్వత భవనాల్లో కాలేజీ నిర్వహణ అసాధ్యంగానే కనిపిస్తోంది. మెడికల్ కాలేజీలో వసతుల కల్పనపై నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మే నెలలోనే సీరియస్ అయింది.

## జానీ మాస్టర్ పై చర్యలెందుకు లేవు : బీజేపీ నేత శిల్పారెడ్డి

హైదరాబాద్ : టాలీవుడ్ ఇండస్ట్రీలో ఓ యువతి (అసిస్టెంట్ కొరియోగరాఫర్)పై డ్యాన్స్ కొరియోగ్రాఫర్ షేక్ జానీ బాషా (జానీ మాస్టర్) లైంగిక వేధింపుల ఘటనను తీవ్రమైన చర్యగా భావిస్తున్నామని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి అన్నారు. ఒక యువతిని ఐదేళ్ల పాటు నరకం చూపించడంతో పాటు, వేధింపులు, దాడులకు పాల్పడటం, మతం మారాలంటూ ఒత్తిళ్లకు గురిచేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇది లవ్ జిహాద్ కేసు. హిందూ అమ్మాయిని ట్రాప్ చేసినట్లు స్పష్టంగా ఎఫ్ఐఆర్ లో నమోదు చేసినప్పటికీ కేసును నీరుగార్చేందుకు నిందితుడిపై పనికిరాని కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఇంతవరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం దుర్మార్గం. ఈ ఘటనకు కొందరు సినీ ఇండస్ట్రీ పెద్దలతో పాటు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే మహిళలపై అత్యాచారాలు, హిందూ మహిళలను మతం మార్చి లైంగికంగా వేధించే ఘటనలు తీవ్రమైనా.. రాష్ట్ర ప్రభుత్వం చీమకుట్టినట్లు కూడా వ్యవహరించకపోవడం సిగ్గుచేటు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. దీనికి హోంశాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బాధ్యత వహించాలి×. రాష్ట్రంలో ఎన్నో అరాచకాలు, అఘాయిత్యాలు జరుగుతున్నా హోంశాఖపై ఒక్కసారి కూడా సమీక్షించలేకపోవడంతో శాంతిభద్రతల పరిస్థితి మరింత దిగజారిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలను తేలికగా తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పై వేధింపులకు, లవ్ జిహాదీ చర్యలకు పాల్పడిన షేక్ జానీపై గతంలోనూ నేరచరిత్ర ఉందని, 2015లో ఓ కాలేజీలో మహిళపై దాడి కేసులో 2019లో మేడ్చల్ కోర్టు ఆరునెలల పాటు జైలుశిక్ష విధించినట్లు స్వయంగా పోలీసులే వెల్లడించారు. తాజాగా మరోసారి మహిళా డ్యాన్సర్ పై, మైనర్ గా ఉన్నప్పటి నుంచీ వేధింపులకు పాల్పడినట్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఈ కేసును చులకనగా తీసుకోవడాన్ని బిజెపి మహిళా మోర్చా తీవ్రంగా ఖండిస్తోంది.

# సీతారాం ఏచూరి లేని భారత రాజకీయం

దాదాపు 15 సంవత్సరాల క్రితం 2009 ఆగస్టు 30న హైదరాబాద్‌లో జరిగిన నా ఇండియా గేట్ పుస్తకావిష్కరణ సభలో నాటి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నేత ముప్పవరపు వెంకయ్యనాయుడు, సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యుడు సీతారాం ఏచూరి పాల్గొన్నారు. ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ తొలి ప్రతి అందుకున్న ఈ సమావేశంలో ఒకే వేదికపై మూడు విభిన్నమైన భావజాలాలు గల ముగ్గురు ప్రముఖ నేతలు హాజరు కావడం అపూర్వమని ఒక జాతీయ పత్రిక అభివర్ణించింది. జైపాల్, వెంకయ్య, సీతారాం ఏచూరి మంచి స్నేహితులు. పార్లమెంట్‌లోనూ, బయటా ముగ్గురూ ఘర్షించుకున్నా, తటస్థ పడినప్పుడు స్నేహపూర్వకంగా పలకరించుకునేవారు. 15 సంవత్సరాల క్రితం జరిగిన ఇలాంటి పరిణామాన్ని ఇప్పుడు దేశంలో ఎక్కడైనా ఊహించుకోగలమా? దేశంలో మూడు సైద్ధాంతిక భావజాలాల మధ్య సంఘర్షణే జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తాయని సీతారాం ఏచూరి ఆనాడు పుస్తకావిష్కరణ సభలో అన్నారు. ఇవాళ సీతారాం ఏచూరి మన మధ్య లేరు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మూడవ భావజాలం కూడా తీవ్ర సంక్షోభంలో ఉంది. సిద్ధాంతాలకు అతీతంగా ఆయన రాజకీయ నేతల మధ్య నెలకొల్పిన స్నేహపూరిత వైఖరి కూడా ఇవాళ పూర్తిగా మృగ్యమైంది. వర్తమాన సామాజిక చరిత్రలో భాగంగా గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఘటనలు దేశ రాజకీయాల పరిణామాల్ని నిర్దేశించే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా సీతారాం ఏచూరి మరణాన్ని కేవలం ఒక వ్యక్తి మరణంగా కొట్టిపారేయలేము. వామపక్ష పార్టీలు మనుగడకోసం తీవ్ర యత్నాలు చేస్తున్నప్పటికీ సీతారాం ఏచూరి దేశ వ్యాప్తంగా ఒక ప్రత్యామ్నాయ భావజాలం వ్యాపించేందుకు, దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక కీలక అంశాలపై చర్చ జరిగేందుకు దోహదం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ప్రతిపక్షాలను పూర్తిగా తుడిచిపెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ప్రతిఘటించి బీజేపీయేతర పక్షాలను సంఘటితం చేసేందుకు శక్తి యుక్తులొడ్డారు. 'కాంగ్రెస్ వామపక్షాల ప్రభావంతో పనిచేస్తోంది' అని మోదీ విమర్శించేంతగా ఆయన కాంగ్రెస్‌కు దిశానిర్దేశం చేశారు. సీతారాం ఏచూరితో తాను ఎన్నో సుదీర్ఘ సంభాషణలు చేసేవాడినని రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు. పదేళ్ల తర్వాత మోదీ హయాంలోని బీజేపీ సంఖ్యాబలం తగ్గి, ఇండియా కూటమి బలోపేతం కావడంలో సీతారాం ఏచూరి పాత్రను ఎవరూ విస్మరించలేరు. ఒక వ్యక్తిగా కాకుండా ఒక వ్యవస్థగా సీతారాం ఏచూరి పనిచేసిన ఆయన కార్యాచరణ గురించి ఆయనను దగ్గరినుంచి గమనించిన వారికి అర్థమవుతుంది. ఇప్పుడే కాదు. యునైటెడ్ ఫ్రంట్ హయాంలో కూడా ఆయన కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించి ప్రభుత్వం అందుకు అనుగుణంగా నడుచుకునేలా చేశారు. నాడు పెట్రోలు ఒక్క రూపాయి పెంచాలన్నా మొత్తం యునైటెడ్ ఫ్రంట్‌లో భాగస్వామ్య పార్టీల నేతలు చర్చించుకునేవారంటే ఏచూరి, తదితరులు అనుసరించిన ప్రజాస్వామిక, సమాఖ్య స్ఫూర్తే కారణం. ఏచూరి ఆలోచనా విధానానికి ఆయన పార్టీ పూర్తిగా సహకరించిందా లేదా అన్నది చర్చనీయాంశం. 2008లో అణు ఒప్పందానికి వ్యతిరేకంగా మద్దతు ఉపసంహరించుకునేందుకు తొందరపడవద్దని అప్పుడు అమెరికాలో ఉన్న సీతారాం ఏచూరి చెప్పినా పార్టీ అంగీకరించలేదు. కనీసం తాను అమెరికా నుంచి తిరిగి వచ్చేంతవరకైనా వేచి చూడమని సీతారాం ఏచూరి చేసిన అభ్యర్థనను పార్టీ తిరస్కరించి యూపీఏ సర్కార్‌కు మద్దతు ఉపసంహరించుకోవడమే కాక ఆయన అభీష్టానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని నిర్ణయించుకుంది. కాని ములాయంసింగ్ యాదవ్ వంటి నేతలు సహకరించకపోవడంతో సీపీఐ(ఎం) ప్రయత్నాలు ఫలించలేదు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో వామపక్షాలు తీవ్రంగా నష్టపోయాయి. తమ నిర్ణయం సరైనదేనని, తాము వామపక్షాల మధ్య ఐక్యత సాధించి, కాంగ్రెసేతర, బీజేపీయేతర ఫ్రంట్‌ను బలోపేతం చేస్తామని నాటి ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్ ప్రకటించారు. అయితే తాము అణు ఒప్పందాన్ని వ్యతిరేకించడం సరైనదేకాని, మద్దతు ఉపసంహరించుకోవడం తప్పేనని సీతారాం ఏచూరి 2015లో తాను ప్రధాన కార్యదర్శి అయిన తర్వాత అంగీకరించారు. యునైటెడ్ ఫ్రంట్ హయాంలో 1996లో అప్పటి ముఖ్యమంత్రి జ్యోతి బసును ప్రధానమంత్రి కాకుండా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ అడ్డుపడింది. ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాల్సిందిగా నాడు కర్ణాటక భవన్‌లో సమావేశమైన చంద్రబాబు, దేవెగౌడ, ములాయంసింగ్ యాదవ్, లాలూ తదితరులు పార్టీని కోరినా అందుకు అంగీకరించలేదు. ఇది ఒక చారిత్రక తప్పిదమని, తాను ప్రధానమంత్రి అయితే అనేక ప్రజానుకూల చర్యలు తీసుకునేవాడినని జ్యోతి బసు స్వయంగా ఆ తర్వాత ప్రకటించారు. బహుశా దేవెగౌడ బదులు జ్యోతిబసు ప్రధాని అయితే కాంగ్రెస్ యునైటెడ్ ఫ్రంట్ సర్కార్‌ను పడగొట్టేందుకు తొందరపడేది కాదేమో.. అన్న చర్చ కూడా తర్వాతి కాలంలో జరిగింది. అదే విధంగా యూపీఏ ప్రభుత్వానికి 2008లో సీపీఐ(ఎం) మద్దతు ఉపసంహరించుకోకుండా ఉంటే, 2009%-%-14 మధ్య యూపీఏ సర్కార్ హయాంలో కుంభకోణాలు, అవినీతి కార్యకలాపాలు జరగకుండా సీపీఐ(ఎం) దిశానిర్దేశం చేసేదేమో అన్న చర్చ కూడా జరిగింది. సీపీఐ(ఎం) మద్దతు ఉన్న కాలంలో యూపీఏ తొలిదశ ప్రభుత్వంపై ఎలాంటి అవినీతి ఆరోపణలూ రాలేదు. సీపీఐ(ఎం) నిర్దేశకత్వం లేనందువల్లే యూపీఏ ప్రభుత్వం రకరకాల ఆరోపణలకు గురై ప్రజాదరణను కోల్పోయి నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ ఘనవిజయం సాధించడం జరిగిందన్న వ్యాఖ్యానాలు కూడా వినిపించాయి. తద్వారా కాంగ్రెస్‌తో పాటు వామపక్షాలు కూడా దేశంలో తీవ్రంగా దెబ్బతిన్నాయి. మళ్లీ ఏచూరి లైన్ మూలంగానే బీజేపీయేతర పక్షాలు ఇప్పుడిప్పుడే బలం పుంజుకోవడం ప్రారంభించాయి. ఏచూరి ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ ఆయన రాజకీయ జీవితం అంతర్గతంగా సాఫీగా సాగలేదు. ఆయన ఆలోచనలకు, తీసుకోదలచిన నిర్ణయాలకూ పార్టీ పోలిట్ బ్యూరోలో చుక్కెదురైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. విశాఖపట్టణం, హైదరాబాద్‌లో ఆయనను ప్రధాన కార్యదర్శిగా కాకుండా చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు జరిగాయి. ఆయన మూడవసారి రాజ్యసభకు ఎన్నిక కాకుండా పార్టీ బలంగా అడ్డుపడింది. దాదాపు పది సంవత్సరాలు రాజ్యసభలో చేసిన అద్భుత ప్రసంగాలు, మోదీ ప్రభుత్వంపై చేసిన బలమైన విమర్శలు, ప్రతిపక్షాల ఐక్యతకోసం ఆయన చేసిన ప్రయత్నాలు తెలిసిన వారికి రాజ్యసభలో ఆయన లేని లోటు కొట్టొచ్చినట్లు కనపడింది. 'ఏం చేస్తాం.. మావాళ్లే నన్ను రానివ్వడం లేదు'. అని సెంట్రల్ హాలులో ఆయన బాధపడుతూ చెప్పిన దృశ్యం ఇంకా మరిచిపోలేనిది. 'బీజేపీయేతర ఫ్రంట్‌ను బలోపేతం చేసేందుకు వేము చేసిన ప్రయత్నాలు కొంత విజయవంతం అయ్యాయి కాని సీపీఐ(ఎం)ను బలోపేతం చేసేందుకు ఇక నేను తీవ్రయత్నాలు చేయాల్సి ఉన్నది..' అని ఏచూరి తన చివరి ఇంటర్వ్యూలో అన్నారు. తన ప్రయత్నాలు నెరవేరకముందే ఆయన కన్నుమూశారు. ఈ నేపథ్యంలో ఏచూరి తర్వాత బాధ్యతలు స్వీకరించే నేత సీపీఐ(ఎం)ను బలోపేతం చేయగలరా. ఏచూరి లాగా సమర్థంగా బీజేపీయేతర పక్షాలను ఏకం చేసి ఒక సైద్ధాంతిక దిశా నిర్దేశం చేయగలరా అన్న సందేహం నెలకొన్నది. సీతారాం ఏచూరి మరణంతో పాటు ఇటీవలి కాలంలో జరిగిన ముఖ్యమైన పరిణామాల్లో ఒకటి ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడవ ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకోవడం. మొదటి రెండు ప్రభుత్వాలు వందరోజులు పూర్తి చేసుకున్న తర్వాత కనపడిన ఉత్సాహకరమైన సన్నివేశాలు ఇప్పుడు అంతగా కనపడడం లేదు. అప్పుడు బీజేపీ ఒక్కటే తన ఢంకా తాను భజాయించుకుంది. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ బీజేపీ నేతలే ఎక్కువగా ఉత్సాహం కనపరుస్తున్నారు. వందరోజులు పూర్తవుతుండగానే ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన 74వ పుట్టిన రోజును పూర్తి చేసుకుని 75వ



సంవత్సరంలో అడుగుపెడుతున్నారు. ఆయన 75 సంవత్సరాలు పూర్తి చేసుకునే సమయంలోపు అనేక కీలక రాజకీయ పరీక్షలను ఎదుర్కోనున్నారు. హర్యానా, జమ్ముకశ్మీర్, ఢిల్లీ, మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించడం అంత సులభంగా కనపడడం లేదు. గత పదేళ్లుగా కనపడ్డ మోదీ ముద్ర, ప్రభావం ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయాల్లో అంత బలంగా గోచరించడం లేదు. ఈ అయిదు రాష్ట్రాల్లో బీజేపీ తన సత్తా చూపకపోతే ఏమి జరుగుతుందన్న విషయంలో బీజేపీలోనే అంతర్గత చర్చ జరుగుతోంది. బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ ఈ సారి ఆయన ప్రతి చర్యలను నిశితంగా గమనిస్తోంది. 'నేను గణేశ్ పూజలో పాల్గొంటే కూడా కాంగ్రెస్ విమర్శిస్తోంది..' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం ఒడిషాలో వాపోయారు. మోదీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నివాసంలో గణేశ్ పూజకు హాజరయినందుకు ప్రతిపక్షాలు విమర్శించాయి. భారత ప్రధాన న్యాయమూర్తి నివాసంలో గణేశ్ పూజకు ప్రధానమంత్రి హాజరు కావడం వల్ల న్యాయవ్యవస్థ స్వతంత్రతను ప్రశ్నార్థకం చేసిందని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో పాటు అనేక మంది న్యాయనిపుణులు విమర్శించారు. మరో రెండునెలల్లో పదవీవిరమణ చేస్తున్న జస్టిస్ చంద్రచూడ్ కూడా జస్టిస్ గొగోయ్ లాగే నామినేటెడ్ కోటాలో రాజ్యసభ సభ్యత్వాన్ని ఆశిస్తున్నారేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 'మన మధ్య స్నేహ పూర్వక సంబంధాలు ఉండాలి' అని ఒకప్పుడు సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వెంకటాచలయ్యతో అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు ఒక కార్యక్రమంలో అన్నారు. 'మన రాజ్యాంగ వ్యవస్థలో ప్రభుత్వానికీ, న్యాయవ్యవస్థకూ స్నేహ సంబంధాలకు ఆస్కారం లేదు. అవి తమ పాత్రను సరిగ్గా నిర్వహించాలి కాని స్నేహ పూర్వకంగా కాదు' అని జస్టిస్ వెంకటాచలయ్య పీవీకి స్పష్టం చేశారు! కాని తర్వాతి కాలంలో న్యాయవ్యవస్థ, ప్రభుత్వం తమ మధ్య ఉండాల్సిన లక్ష్మణ రేఖను తావే తొలగించుకుంటున్నాయేమోనన్న అనుమానాలు తీవ్రతరమయ్యాయి.

# రోజా రిటర్న్స్



**తిరుపతి :** కోల్పోయిన చోటే వెతుక్కోవాలనే నానుడిని నిజం చేస్తున్నారు మాజీ మంత్రి రోజా. తన సొంత నియోజకవర్గంలో నగరిలో అంతా సెట్ చేసుకోడానికి చకచకా పావులు కదుపుతున్నారు. తన ఓటమి కారణమైన సొంత పార్టీ నేతలపై ప్రతీకారం తీర్చుకుంటున్నారు. తన కంట్లో నలుసులా వ్యవహరిస్తున్న నగరి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కేజే శాంతి దంపతులను పార్టీ నుంచి సస్పెండ్ చేయించిన తన కసిని తీర్చుకున్నారు. నగరిపై మళ్లీ పట్టు పెంచుకునేలా రోజా చేస్తున్న ప్రయత్నాలు ఆసక్తికరంగా మారాయి. మూడేళ్లుగా నగరిలో రోజాకు ఎదురైన కష్టాలు అన్నీఇన్నీ కావు. అధికార పార్టీలో మంత్రి పదవిలో ఉన్నప్పటికీ రోజాకు సంతోషం ఉండేది కాదు. మొన్నటి ఎన్నికల వరకు ఆమెకు ఇంటాబయటా సమస్యలే. ముఖ్యంగా సొంత పార్టీ నేతలే రోజాను ఓడించేందుకు కంకణం కట్టుకున్నారు. శపథం చేసి మరీ అన్నంత పని చేశారు. కూటమి సునామీలో తానూ కొట్టుకుపోయానన్న బాధ కన్నా? సొంత నియోజకవర్గంలో సొంత పార్టీ నేతలే వెన్నుపోటు పొడవడం రోజాను ఎక్కువ బాధపెట్టింది. జిల్లాకు చెందిన వైసీపీ ముఖ్యులు కూడా రోజా ఓటమి వెనక ఉన్నారని అనుమానాలు ఉన్నాయి. ఓటమి తర్వాత మూడు నెలల పాటు సైలెంట్‌గా ఉన్న రోజా.. ఇప్పుడు తన రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రోజాపై రకరకాల ప్రచారాలు జరిగాయి. ముఖ్యంగా ఆమె వైసీపీని రాష్ట్ర రాజకీయాలను వదిలేసి తమిళ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇస్తారని విస్తృత ప్రచారం జరిగింది. కానీ, ఆ ప్రచారాలను మౌనంగా భరించిన రోజా? వాటి వెనుక సొంత పార్టీ ప్రత్యర్థులే ఉన్నారని గ్రహించి వారికి చెక్ చెప్పేలా అడుగులు వేశారని అంటున్నారు. సమయం చూసి ప్రత్యర్థుల పని పట్టాలని భావించిన రోజా.. పార్టీ అధినేత జగన్‌తో జరిగిన సమావేశంలో మొత్తం తన బాధను వెల్లగక్కారని చెబుతున్నారు. మూడు రోజుల క్రితం ఉమ్మడి జిల్లా నేతలతో మాజీ సీఎం జగన్ సమావేశమవ్వగా, తన ఓటమికి కారణాలను వివరించిన రోజా? మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శాంతి దంపతులపై వేటు వేయాల్సిందిగా కోరినట్లు సమాచారం. రోజా వినతి మేరకు సత్వరమే స్పందించిన జగన్? శాంతి, ఆమె భర్త కుమార్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ప్రకటన జారీ చేశారు. వాస్తవానికి రోజాకు? పార్టీలోని మిగిలిన క్యాడర్‌కు చాలా గ్యాప్ ఉండేదని చెబుతున్నారు. నగరిలో రోజాకు వ్యతిరేకంగా మూడు నాలుగు గ్రూపుల పనిచేసేవి. వీరిలో కేజే శాంతి, కుమార్ తప్ప మిగిలిన వారంతా ఎన్నికలకు ముందే టీడీపీలో చేరిపోయారు. ఎన్నికల్లో శాంతి దంపతులు కూడా రోజాకు వ్యతిరేకంగా పనిచేశారనే ప్రచారం ఉంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులైన శాంతి దంపతులు.. రోజా నగరిని వీడితే వైసీపీ ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకోవాలని భావించారు. ఎన్నికల అనంతరం రోజాకు నగరికి సంబంధాలు లేవని ఓ వీడియో కూడా విడుదల చేశారు. అయితే ఆ వీడియోపై ఎలాంటి వ్యాఖ్యలు చేయని రోజా సైలెంట్‌గా తన పని పూర్తి చేశారు. అధినేత అండదండలతో పెద్దిరెడ్డి మనషులైనా తన నియోజకవర్గంలో తన మాటే శాసనం అన్న సంకేతాలు పంపగలిగారంటున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా, కేజే శాంతి ఈడిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా నామినేటెడ్ పదవిని పొందారు. అంతకు ముందు మునిసిపల్ చైర్‌పర్సన్ గానూ పనిచేశారు. నగరిలో తొలి నుంచి వైసీపీకి వెన్నుదన్నుగా ఉన్నది శాంతి దంపతులే. నగరి వైసీపీ ఇన్ ఛార్జ్ గా రోజా బాధ్యతలు స్వీకరించాక ఆమెకు తొలుత ఆశ్రయం ఇచ్చింది కూడా వారే. 2014, 2019 ఎన్నికల్లో రోజా గెలుపు కోసం ఎంతో కృషి చేశారు. రెండోసారి రోజా ఎమ్మెల్యే అయ్యాక కేజే దంపతులతో విభేదాలు మొదలయ్యాయి. తెలుగుదేశం పార్టీ నేతలను చేరదీసి తమను నిర్లక్ష్యం చేస్తున్నారని రోజాపై కేజే దంపతులు వ్యతిరేకత పెంచుకున్నారు. వారి అసంతృప్తిని రోజా కూడా లైట్‌గా తీసుకోవడంతో క్రమంగా గ్యాప్ పెరిగిపోయింది. చివరికి ఒకనాటి మిత్రులు బద్ధశత్రువులుగా మారిపోయారు. వీరి పంచాయతీపై అధినేత వైఎస్ జగన్ ఫోకస్ చేసిన, అసమ్మతి చల్లారలేదు. శాంతి, రోజా చేతులు కలిపేలా బహిరంగ వేదికపై జగన్ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. ఇక అప్పటి నుంచి విభేదాలు మరింత ఎక్కువ కావడం.. అవి రోజా ఓటమికి దారితీయడంతో ఇప్పుడు దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నారు రోజా.. మొత్తానికి పార్టీ నుంచి ప్రత్యర్థులను పంపడం ద్వారా నగరిలో రోజా మాటకే వైసీపీ అధిక ప్రాధాన్యమిచ్చినట్లైంది. జిల్లా పార్టీకి పెద్దదిక్కుగా చెప్పే పెద్దిరెడ్డి సైతం రోజా ఫిర్యాదుపై అభ్యంతరం వ్యక్తం చేయలేదంటున్నారు. దీంతో అధినేత జగన్ వెంటనే చర్యలకు దిగారు. ఇక రోజాకు పార్టీ పరమైన తలనొప్పులు తప్పించడంతోపాటు అదనంగా పార్టీ అధికార ప్రతినిధిగా నియమించి ప్రోత్సహించారు. ఈ పరిణామాలతో వంద రోజులుగా తనపై వస్తున్న అన్నీ ఊహాగానాలకు చెక్ చెప్పిన రోజా? నగరి వైసీపీలో తనదే హవా అని చాటిచెప్పారు.

# విశాఖలో నూనె వ్యాపారుల కృత్రిమ కొరత

**విశాఖపట్టణం :** శాఖలో నూనె వ్యాపారులు కృత్రిమ కొరత గేమ్ మొదలెట్టేశారు. నూనెల దిగుమతులపై 20 శాతం సుంకం పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి ప్రకటించింది. అది ఇంకా పూర్తిస్థాయిలో అమల్లోకి రాలేదు. కానీ డీలర్లు సిండికేట్‌గా మారిపోయి నూనె అమ్మకాల్ని రెండ్రోజుల పాటు నిలిపేసి కృత్రిమ డిమాండ్ సృష్టించేశారు. శని, ఆదివారాల్లో నూనె అమ్మకాలుండవంటూ చిరు వ్యాపారులకు వర్తమానం పంపించేశారు. అసలే వినాయక చవితి సంబరాల్లో భాగంగా చాలా చోట్ల అన్న సంతర్పణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో వినియోగదారులకు జెల్ల కొట్టేలా శనివారం తెల్లవారుజాము నుంచే వ్యాపారులు 30 శాతం ధరలు పెంచేసి విక్రయాలు చేస్తున్నారు. వాస్తవానికి కేంద్రం ప్రకటించింది లూజ్ ఆయిల్‌పై.. అంటే ట్యాంకర్ల ద్వారా గుజరాత్, ముంబయి, కాకినాడ వంటి పోర్టులకు వచ్చే నూనెల్ని బడా వ్యాపారులు ఫిల్టర్ చేసి, ప్యాకెట్లు, డబ్బాల రూపంలో సరఫరా చేస్తుంటారు. ఇదంతా పూర్తవడానికి కనీసం రెండు మూడు రోజులైనా పడుతుంది. కానీ కేంద్రం పేరు చెప్పి వ్యాపారులు ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లో కోట్లాది రూపాయల నూనె స్టాక్‌ను బ్లాక్ చేసేశారు. ఫలితంగా చిరు వ్యాపారులు కూడా తమ వద్ద ఉన్న స్టాకుకు ధరల రెక్కలు తొడిగేశారు. పదిహేను కిలోల నూనె డబ్బా నిన్నటి వరకు రూ. 1600 వరకు పలికేది. ఇప్పుడు ఆ డబ్బాను రూ. 1900, రూ. 2వేల వరకు అమ్ముకుంటున్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని రానున్న రోజుల్లో ఇంకా ఇబ్బందులుంటాయంటూ పెద్ద డీలర్లు, చిన్న డీలర్లు బెదిరింపులకు పాల్పడుతున్నారు. నూనె ప్యాకెట్ల ధరల్ని పెంచేస్తున్నారు. కేంద్రం విధించిన 20 శాతం సుంకం పెంపుపై స్థానిక మార్కెట్ మరో 7.5 శాతం ట్యాక్సులు కలపబడతాయి. కానీ అంతకుమరింత అంటూ




30 శాతం అదనంగా ధరలు పెంచేసి విక్రయాలు చేసేస్తున్నారు. నూనె వ్యాపారులు కృత్రిమ మార్కెట్ సృష్టిస్తున్నా విశాఖలో అడిగే నాథుడే లేడు. వినియోగదారులకు ఊరట కలిగించేలా ఏపీ ప్రభుత్వం కనీసం ఒక్క ప్రకటనా ఇవ్వలేదు. పౌర సరఫరాల శాఖ గానీ, మార్కెటింగ్ విభాగం గానీ, జాయింట్ కలెక్టర్ నుంచి గానీ కనీసం సమాచారం లేదు. వరుసగా మూడ్రోజుల పాటు సెలవులు కూడా కలిసి రావడంతో వ్యాపారులు ఆడింది ఆట పాడిందే పాటగా మల్చుకుంటున్నారు. ఒక్కో బాక్సుపై (16ప్యాకెట్లుండే) కూడా 30శాతం ధరలు అధికంగా పెంచేసి అమ్మేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొవిడ్ విజృంభించిన సమయంలోనూ ఇంతలా ధరలు పెంచలేదని వినియోగదారులు వాపోతున్నారు. పామాయిల్, రిఫైండ్ ఆయిల్ ధరల పెంపుపై అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# కోవర్టులు పై వేటు తప్పదా



**విజయవాడ :** ఎన్నికల్లో టిడిపి సూపర్ విక్టరీ సాధించింది. సొంతంగానే 135 స్థానాల్లో విజయం సాధించింది. కూ టమిపరంగా 164 సీట్లను కైవసం చేసుకుంది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 100 రోజులు అవుతుంది. ఈనెల 20వ తేదీతో వందరోజుల పాలన పూర్తవుతుంది. దీంతో మూడు పార్టీలు సంబరాలు చేసుకునేందుకు సిద్ధపడుతున్నాయి. అయితే ఇదే క్రమంలో చంద్రబాబు కొన్ని రకాల లోపాలను సరి చేసుకునే పనిలో పడ్డారు. ముఖ్యంగా ఎమ్మెల్యేల పనితీరును మదించనున్నారు. కొందరు వ్యవహరిస్తున్న తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని నివేదికలు వచ్చాయి. వాటి ప్రకారం దిద్దుబాటు చర్యలకు దిగనున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో కొందరు ఎమ్మెల్యేలకు భారీ షాక్ తగలనున్నట్లు సమాచారం. పార్టీకి వ్యతిరేకంగా, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా వ్యవహరిస్తున్న వారి పేర్లు ఇప్పటికే చంద్రబాబు టేబుల్ పై ఉన్నట్లు సమాచారం. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలతో పాటు బిజెపి, జనసేన ఎమ్మెల్యేలకు కీలక సూచనలు చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారాన్ని అప్పగించారని.. దానిని దుర్వినియోగం చేయవద్దని హితవు పలికారు. పవన్ సైతం అదే విషయాన్ని చెప్పుకొచ్చారు. చివరకు తాను తప్పు చేసిన చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే కూటమి అధినేతలుగా చంద్రబాబు, పవన్ కీలక సూచనలు చేసినా కొందరు ఎమ్మెల్యేలు పెడచెవిన పెట్టినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. అటువంటి వారందరికీ ఇప్పటికే హెచ్చరికలు పంపారని.. ఇప్పుడు నేరుగా మరోసారి హెచ్చరించనున్నట్లు సమాచారం. ఓ ముగ్గురు ఎమ్మెల్యేలపై వ్యతిరేకంగా నివేదికలు వచ్చినట్లు తెలుస్తోంది. ఓ మహిళ ఎమ్మెల్యే భర్త ఆగడాలు ఎక్కువయ్యాయని.. మరో ఎమ్మెల్యే వైసీపీ శ్రేణులకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని? మరొకరు ఇసుక ఆగడాల్లో ఎక్కువగా తల దూర్చుతున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై పార్టీ పరంగా కూడా చంద్రబాబు నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం. మరోసారి వారిని సుతిమెత్తగా హెచ్చరించనున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఈనెల 18న క్యాబినెట్ మీటింగ్ ఉంటుంది. 20న వందరోజుల పాలన పూర్తవుతుంది. అందుకే ముందుగా ఎమ్మెల్యేలకు కీలకమైన సూచనలు చేసి సంబరాలకు పిలుపు ఇవ్వనున్నారు.

# అనంతలో బంజరాలు పండుగ సందడి

**అనంతపురం :** సింధు నాగరికత నుంచి సనాతన సంస్కృతి సాంప్రదాయాలను.. సనాతన ధర్మాన్ని పాటిస్తున్నారు బంజారాలు. తెలంగాణలో బతుకమ్మ పండుగ తరహాలో గిరిజన తండాలో పల్లెదనం ఉట్టిపడేలా పూర్వీకుల నుంచి వస్తున్న తమ ఆచారాన్ని కొనసాగిస్తున్నారు. బంజారాలు హర్యాలీ తీజ్ పండుగ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. బంజారా కళలను కనుమరుగు కాకుండా వాటికి జీవం పోస్తూ నేటికీ వారి ఆచార సాంప్రదాయాలను అనుసరిస్తూ ఉన్నారు. రాను రానూ మారుతున్న కాలానుగుణంగా బంజారాల తీజ్ పండుగను అక్కడక్కడ ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ప్రస్తుతం అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండాలో ఈ ఉత్సవాలను 11 రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారు. విశిష్ట చరిత్ర కలిగిన తీజ్ ఉత్సవాలను కన్యలు పండుగ జరపాలని గ్రామ పెద్ద ఇంటికి వెళతారు. గ్రామపెద్ద కుల గోత్రం వారిని సమావేశపరిచి తీజ్ పండుగ జరపాలని అందరి అభిప్రాయాలు సేకరించి చివరికి నిర్ణయం తీసుకుంటారు. ఈ పండుగ రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క మాసాలలో నిర్వహించుకుంటారు. పూర్వం నుంచి కీర్తనల ఆధారంగా పండుగ శ్రావణ, భాద్రపద మాసాలలో నిర్వహించాలని పూర్వీకుల నుంచి వస్తున్న ఆనవాయితీ. ఈ పండుగ జరపడం వల్ల గోధుమ మొక్కలు గంప (బుట్ట)లో ఏ రకంగా అయితే పచ్చగా మొలకెత్తి పెరుగుతాయో అలా బంజారాల గ్రామలు, సమాజం, పంట పొలాలు, జీవజాతులు అన్ని కూడా సస్యశ్యామలంగా ఉండాలన్న ఆలోచనతో పండుగ నిర్వహిస్తారు. ఈ పండుగ తలపెట్టే బంజారా యువతులు (పెళ్లి కాని యువతులు ) 11 రోజులపాటు వ్రతము అనుసరిస్తూ ఆహార నియమాలను పాటించి భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరి కుటుంబాలు బాగుండాలని నవతరానికి బీజం లాంటిది తీజ్ పండుగని బంజారా నేతలు పేర్కొన్నారు. గంపలలో మొలకెత్తిన




గోధుమ మొక్కలను తుల్జా భవాని సామా సంగ్ మహారాజ్ లను పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి గంపలో పెరిగిన తీజ్ మొక్కలను బంజారా నేతలకు తమ తలపాగలు ఉంచుతారు. ఈ మొక్కలను బంజారా లు భక్తిశ్రద్ధలతో తమ ఇండ్లలో భద్రపరచుకుంటారు. ఆ మొక్కలు ఎవరింట్లో అయితే ఉంటదో వారింట్లో సుఖ సంతోషాలు శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లుతాయని బంజారాల విశ్వాసం. ఉత్సవాల ఆఖరి రోజు గోధుమ మొక్కలు ఉన్న గంపలను శోభాయాత్రగా ప్రదర్శన నిర్వహించి గ్రామ నాయక్ బావిలో నిమజ్జనం చేస్తారు. అనంతరం బంజారా కన్యల సోదరులు తెచ్చిన తిను బండారాలు గుగ్గులను ఒకచోట చేరి ఆరగిస్తారు. ఇంతటితో ఈ పండుగ ముగిస్తుంది. తీజ్ పండుగ తిలకించడానికి రూపా నాయక్ తండాకు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి బంజారాలు వచ్చి పండుగలు పాల్గొంటారు. రూపా నాయక్ తండాలోని నాయక్ డావో కార్ భారీ చౌహాన్ రాథోడ్ పమార్ జాదవ్ గోత్రాల వారు సమిష్టిగా పాల్గొని పండుగను జరుపుతారు. రూపా నాయక్ తండాకు అనుబంధంగా ఉన్న కలగల తండా, జేరుట్ల రాంపురం తండా, వెంకటం పల్లి చిన్న తండా, పందికుంట తండా బంజారా లు అధికంగా పాల్గొంటున్నారు.

# జమలీ ఎన్నికలుతో ముందస్తు ఎన్నికలు

**విజయవాడ :** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ జమిలి ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సంకేతాలు అందుతున్నాయి. ఎప్పుడు అనేది చెప్పకపోయినా ఈ ప్రభుత్వం ఐదేళు మాత్రం అధికారంలో ఉండదన్న స్పష్టమైన సిగ్నల్స్ ఇప్పటికే ఎన్డీఏ మిత్రపక్షాలకు చేరినట్లు తెలిసింది. దేశమంతా ఒకే సారి రాష్ట్ర, లోక్‌సభ ఎన్నికలు జరిపే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ప్రధాని మోదీతో పాటు కీలక నేతలు భాగస్వామ్య పక్షాలతో త్వరలో మాట్లాడే అవకాశముంది. అందరినీ ఒప్పించి జమిలి ఎన్నికలకు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఇప్పటికే వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు మళ్లీ జరిగితే ఈసారి ఎవరిది అధికారం అన్నది మాత్రం అన్ని పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది. వరద బాధితులకు భారీ ప్యాకేజీ ప్రకటించిన చంద్రబాబు కూటమి బలంగానే.. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం కూటమి పార్టీలు బలంగా ఉన్నాయి. వంద రోజుల పాలనలో చంద్రబాబు రేపు సమీక్ష చేయనున్నారు. మంత్రులకు కూడా గ్రేడింగ్ ఇవ్వనున్నారు. దీంతో పాటు పాలనపరమైన ఇబ్బందులను కూడా అధిగమించి వీలయినంత త్వరగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. అందులో భాగంగా చంద్రబాబు తొలుత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు యువతకు నిరుద్యోగ భృతిని కూడా అందచేయాలని చూస్తున్నారు. అదే సమయంలో రేపు ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశాన్ని నిర్వహించడంతో పాటు ఎమ్మెల్యేలకు కూడా మార్గదర్శనం చేయనున్నారు. అంటే చంద్రబాబు కూడా జమిలి ఎన్నికలకు దాదాపు సిద్ధమయినట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి అర్థమవుతుందని ఒక సీనియర్ నేత వ్యాఖ్యానించారు. కాపు + కమ్మ + కమలం కాంబినేషన్ తో మరోసారి విజయం తథ్యమని నమ్ముతున్నారు. అదే సమయంలో ప్రతిపక్ష వైసీపీ కూడా పుంజుకునే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే జగన్ చేసిన కొన్ని జిల్లాల పర్యటనకు మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో వైసీపీ నేతలు త్వరలోనే యాక్టివ్ అయ్యేందుకు కూడా జగన్ త్వరలో ముఖ్య నేతలతో సమావేశం కానున్నట్లు తెలిసింది. పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం మేరకు జమిలి ఎన్నికల అంటే దాదాపు సాధారణ ఎన్నికలకు రెండు, మూడేళ్లు ముందే వస్తాయన్న ఊహాగానాలు చెలరేగుతుండటంతో ఇక



నియోజకవర్గాల వారీగా నేతలు యాక్టివ్ అయ్యేందుకు జగన్ స్వయంగా రంగంలోకి దిగనున్నారని తెలిసింది. ఇప్పటికే కొన్ని జిల్లాలకు అధ్యక్షులతో పాటు పార్టీ అధికార ప్రతినిధులను కూడా నియమించిన జగన్ మరిన్ని నియామకాలు చేపడతారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. జమిలి ఎన్నికలు జరిగితే ఈసారి కూడా ప్రజాతీర్పు తమకు అనుకూలంగా ఉంటుందని చంద్రబాబు భావిస్తున్నారు. వరదల సమయంలో తాను పడిన శ్రమతో పాటు ప్రభుత్వం చూపిన చొరవతో ప్రాణనష్టం తగ్గించిన విధానం పట్ల కూడా ప్రజలు ఆకర్షితులయ్యారన్న ఫీడ్ బ్యాక్ చంద్రబాబుకు ఇప్పటికే చేరిందని తెలిసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా జమిలి ఎన్నికలు తమ హయాంలోనే జరుగుతాయని స్పష్టం చేయడంతో చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. అదే సమయంలో వైసీపీ అధినేత జగన్ కూడా ముందస్తు ఎన్నికలకు పార్టీని సిద్ధం చేస్తుండటంతో రానున్న రోజుల్లో ఏపీలో మళ్లీ ఎన్నికల హీట్ మొదలయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వైఎస్ జగన్ కూడా ఈసారి ప్రజలు తనను ఆదరిస్తారన్న విశ్వాసంతో ఉన్నారు.

# ఛత్తీస్ ఘడ్ స్టీల్ ప్లాంట్ కు 100 మంది బదిలీ

**విశాఖపట్టణం :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఉక్కు ఉత్పత్తికి సంబంధించి ముడి సరుకులు, బొగ్గు సరఫరా నిలిచిపోయింది. ఇప్పుడు అక్కడ పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులు 100 మందికి వేరే స్టీల్ ప్లాంట్లో సర్దుబాటు చేశారు. దీంతో అనుమానాలు బలపడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ చర్యలు మరింత అనుమానాస్పదంగా మారాయి. ఇంకోవైపు స్టీల్ ప్లాంట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ దీర్ఘకాలిక సెలవు పై వెళ్ళిపోయారు. నవంబర్ 30న ఆయన పదవీ విరమణ చేయనున్నారు. అప్పటివరకు ఆయన సెలవు పెట్టడంతో.. తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం బలపడుతోంది. ఏకకాలంలో ప్లాంట్లో ఉత్పత్తి నిలిచిపోవడం, మేనేజింగ్ డైరెక్టర్ సెలవులోకి వెళ్లిపోవడం, శాశ్వత ఉద్యోగుల సర్దుబాటు జరగడంతో.. ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదని స్పష్టమైంది. వాస్తవానికి కొన్నేళ్ల కిందటే విశాఖ స్టీల్ ప్రైవేటుకరించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించింది. అప్పట్లో వైసీపీ అధికారంలో ఉండేది. కేంద్రంలోని బిజెపితో వైసిపి స్నేహం కొనసాగించేది. దీంతో స్టీల్ ప్లాంట్ విషయంలో వైసిపి కార్నర్ అయింది. అప్పట్లో టిడిపి, జనసేన వైసీపీని టార్గెట్ చేసుకున్నాయి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు జగన్ సహకరిస్తున్నారని ఆరోపణలు చేసేవి. అంతకుముందు ఎన్నికల్లో జగన్ సైతం విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో స్పష్టమైన ప్రకటన చేశారు. ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ కు అండగా నిలబెడతామని.. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం ముడిసరుకు అందిస్తుందని కూడా తేల్చి చెప్పారు. కానీ ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేస్తానని బిజెపి పలుమార్లు ప్రకటించింది. కానీ నేరుగా ఖండించేందుకు అప్పట్లో వైసీపీ సర్కార్ తట పటాయించింది. దీంతో వైసిపి పై ప్రజల్లో ఒక రకమైన అపోహ వచ్చింది. దానిని అప్పట్లో విపక్షాలు ప్రచార అస్త్రంగా మార్చుకున్నాయి. ఇప్పుడురాష్ట్రంలో బిజెపి సానుకూల ప్రభుత్వం



వచ్చింది. మూడు పార్టీల కూటమి ప్రభుత్వం నడుపుతోంది. ఈ నేపథ్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని అంతా భావించారు. అంతటి సాహసం చేయదని అనుకున్నారు. కానీ ఇప్పుడు కేంద్రం గట్టిగానే పావులు కాదపడం ప్రారంభించింది. ముడి సరుకు లేకపోవడంతో ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో ఉద్యోగులకు పని లేకుండా పోయింది. అందుకే వారిని చత్తీస్గడ్ లోని మరో సీల్ ప్లాంట్ కు సర్దుబాటు చేశారు. దీంతో ప్రైవేటీకరణకు చకచకా అడుగులు పడుతున్నాయని స్పష్టమైంది. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంలో ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం కార్నర్ అవుతోంది. స్టీల్ ప్లాంట్ ఉన్న గాజువాక కు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. విశాఖ ఎంపీగా శ్రీ భరత్ ఉన్నారు. ఇప్పుడు టిడిపి చుట్టూ రాజకీయం జరుగుతుండడంతో వారు అలర్ట్ అయ్యారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రంతో సానుకూల చర్చలు జరుగుతున్నాయని.. ఒకవేళ వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుంటే పదవులకు రాజీనామా చేసి ఆందోళనలో కూర్చుంటామని వారు హామీ ఇచ్చారు. వారు అలా హామీ ఇచ్చిన గంటల వ్యవధిలోనే ఉద్యోగులను వేరే స్టీల్ ప్లాంట్లో సర్దుబాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్లాంట్ ఎండి ఏకంగా సెలవు పై వెళ్లిపోవడం కూడా ఉద్యోగుల్లో ఆందోళనకు కారణమైంది.

# రాజీవ్ గాంధీ విగ్రహంపై రాద్ధాంతం



**హైదరాబాద్ :** అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విమర్శలు, ప్రశ్నలు సహజం. ఆరోపణలు కూడా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండటం ప్రజాస్వామ్యానికి అవసరం. ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వాన్ని నిలబెట్టడం.. తప్పు చేస్తే ప్రజా కోర్టులో బోనెక్కించడానికి ప్రతిపక్షం పని చేయాలి. కానీ, ప్రతిపక్షం అయినంత మాత్రానా ప్రభుత్వంపై అక్కర్లేని ఆరోపణలు, అనవసర రాద్ధాంతాలు చేయాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ఏ పనికి శ్రీకారం చుట్టినా అడ్డుతగిలి ఆటంకపరచాల్సిన పనీ లేదు. అనవసర వాద ప్రతివాదనలు చేస్తూ ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించడాన్ని ఎవరూ హర్షించరు. ఇప్పుడు విగ్రహంపై బీఆర్ఎస్ చేస్తున్న గొడవపై ఇలాంటి కామెంట్లే వినిపిస్తున్నాయి.కొత్త సచివాలయంలో తాము ఒక ఐలాండ్ ఏర్పాటు చేశామని, అందులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తాము ఆలోచించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దశాబ్ద వేడుకల్లో ఆవిష్కరించాలని తాము భావించినట్టు చెప్పారు. ఇక్కడో గమ్మత్తు విషయమేమిటంటే.. బీఆర్ఎస్ ప్రకారం తెలంగాణ దశాబ్ది(నవాబ్ది) ఉత్సవాలు జరిగిపోయాయి. తొమ్మిదేళ్లకే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలంటూ వేడుకలు నిర్వహించింది, అది వేరే విషయం. తెలంగాణ తల్లి విగ్రహం కోసమని.. ఇప్పుడు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఎందుకు అభ్యంతర పెడుతున్నారనేది కాంగ్రెస్ నుంచి వినిపిస్తున్న ప్రశ్న. తెలంగాణ తల్లి కొలువుదీరాల్సిన చోట ప్రతిష్టించిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సకల మర్యాదలతో తొలగించి గాంధీ భవన్‌కు పంపుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. వారు ఏం చేసుకున్నా తాము వెనక్కి తగ్గబోమని, తమ ప్రభుత్వం వచ్చాక ఇది చేసి తీరుతామన్నారు.తాము తెలంగాణ తల్లి విగ్రహానికి వ్యతిరేకం కాదని, ఇంకా చెప్పాలంటే.. ఈ డిసెంబర్ 9వ తేదీన ఇదే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని, అది తమ బాధ్యత అని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేసేశారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ ఏర్పాటుపై నాటి కేంద్ర ప్రభుత్వం తొలి ప్రకటన చేసింది. అదే రోజు సోనియా గాంధీ జన్మదినం కూడా. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఈ రోజే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ముహూర్తం ఫిక్స్ చేసింది.పదేళ్లు అధికారంలో ఉండి కూడా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయని బీఆర్ఎస్‌కు ఇప్పుడు తాము సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టగానే ఆ విషయం ఎందుకు గుర్తుకు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. నాటి బీఆర్ఎస్ సర్కారు పెట్టకపోయినా తాము తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి తీరుతామని స్పష్టం చేశారు. అలాంటప్పుడు తెలంగాణ తల్లికి అవమానం జరిగిందని, పాలాభిషేకాలతో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనకు పిలుపు ఇవ్వడంతో ఆంతర్యం ఏమిటో వారికే తెలియాలని కాంగ్రెస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి.రాజీవ్ గాంధీ కాంగ్రెస్ నాయకుడనే ఒకే ఒక్క కారణంతోనే బీఆర్ఎస్ ఆయన విగ్రహాన్ని వ్యతిరేకిస్తున్నదని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. కానీ, ఆయన పూర్వ ప్రధాని కూడా.. దేశంలో టెక్నాలజీకి దారులు వేసిన దార్శనికుడని, దేశాభివృద్ధికి పాటుపడిన మహా నాయకుడని, దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబం ఆయనదని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందాలని, గ్రామాలు సాధికారత సాధించాలనే ఆలోచనతో గ్రామ పంచాయతీ వ్యవస్థలో కీలక మార్పులు తెచ్చిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడంలో తప్పేమీ లేదని, ఆయన కృషిని స్మరించడంలో పొరపాటేమీ లేదని వివరిస్తున్నారు. బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తున్నదని మండిపడుతున్నారు.

# మళ్లా సోషల్ మీడియాలో అమృత




**నల్గొండ :** సోషల్ మీడియాలో తన వస్త్రాధారణపై, మీమ్ పేజెస్ లో విపరీతమైన ట్రోలింగ్ జరిగింది..!! తనపై అసభ్యకరమైన పోస్ట్ లు పెట్టిన ఎఆ లను గుర్తించి,వాటిపై మిర్యాలగూడ పోలీస్ స్టేషన్లో.. అమృత ఫిర్యాదు చేశారు...!! ఇది తెలిసిన కొంత మంది,తమ ఎఆ లోంచి ఆ పోస్ట్ లను వెంటనే డిలీట్ చేసారు..!! మిర్యాలగూడ కు చెందిన అమృత, అదే ఏరియాలో బాగా డబ్బు, పేరు ఉన్న మారుతీరావు కూతురు..!! అయితే చిన్నప్పటి నుంచి గారాబంగా పెంచిన తన కూతురు, వేరే కులానికి చెందిన ప్రణయ్ అనే అబ్బాయిని ప్రేమించింది..ఈ విషయం తెలిసిన మారుతీరావు వాళ్ళ పెళ్ళికి అంగీకరించకపోవటంతో... అమృత ప్రణయ్ కులాంతర వివాహం చేసుకోవాల్సి వచ్చింది..! పరిస్థితుల్లో అమృత తన కుటుంబంతో విడిపోయి దూరంగా ఉంటూ,ప్రణయ్ వాళ్ళ ఇంట్లోనే ఉండేది..కొంత కాలం తర్వాత గర్భవతిగా ఉన్న అమృత హాస్పిటల్ కి చెకప్ కోసం వెళ్తుండగా.. హాస్పిటల్ సమీపంలో..ప్రణయ్ ని.. పదునైన కత్తితో వెనువెంటనే మెడ భాగంలో పోట్లు పొడిచారు..దానితో ప్రణయ్ అక్కడికక్కడే కుప్పకూలి, ప్రాణాలు విడిచాడు.. తర్వాత ఈ హత్య,తన తండ్రి మారుతీరావే చేయించాడని పోలీసుల ముందు లొంగిపోయారు... ఏమైందో తెలియదు.. బెయిల్ మీద విడుదల అయిన తర్వాత ఆత్మహత్య చేసుకుని చనిపోయారు..!! . ఎవరి అజెండా వారిదే అప్పట్లో...ఇదొక పెద్ద ఉద్రిక్తతకు దారితీసింది.. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా స్పందించి,పరామర్శకి వచ్చి, డబుల్ బెడ్రూం ఇళ్లు, మరియు గవర్నమెంట్ ఉద్యోగం ప్రకటించారు ..!! సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉంటూ... అప్పటి నుంచి కొంత కాలం సోషల్ మీడియా కు దూరంగా ఉంటూ వస్తున్న అమృత,ఈ మధ్య రెగ్యులర్గా ఆక్టివ్ గా ఉంటూ...తన ఫ్యామిలీ, లైఫ్ స్టైల్ గురించి అప్డేట్స్ ఇస్తుంది..!! అయితే...ఇది నచ్చని కొందరు... ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ ఉండేవారు..కానీ.. నిన్న తను ఈ విషయం సీరియస్ గా తీసుకుని పోలీసులకు కంప్లైంట్ ఇచ్చింది..!!

# రేషన్ కార్డులకు లైన్ క్లియర్



**వరంగల్ :** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కుటుంబాల నుంచి వేరు పడిన వారు, పెళ్లిళు చేసుకున్నవారు కొత్త రేషన్ కార్డుల కోసం ఆశగా చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు ఆశావాహులకు తెలంగాణ సర్కార్ తీపి కబురు చెప్పింది. అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని తాజాగా కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సోమవారం భేటీ అయిన కేబినెట్ సబ్ కమిటీ రేషన్ కార్డుల జారీపై కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయం తీసుకుంది. కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.అయితే కొత్త రేషన్ కార్డుల అర్హతపై సస్పెన్స్ కొనసాగుతోంది. కార్డుల జారీకి లబ్ధిదారుల ఆదాయ పరిమితి, అర్హతలపై నిబంధనలను పున:సమీక్షిస్తామని చెప్పడంతో ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. బియ్యం అవసరం లేని వారికి స్మార్ట్ హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పడంపైనా అనుమానాలున్నాయి. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షల్లోపు, పట్టణాల్లో రూ.2లక్షల్లోపు ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.అలాగే 3.5 ఎకరాలలోపు తడి, 7.5 ఎకరాలలోపు మెట్ట భూమి ఉన్నవారికి మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిసింది. అయితే ఏపీ, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్‌లో ఆదాయ పరిమితులు పరిశీలించామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. రాష్ట్రంలోనూ పరిమితి పెంచాలా? తగ్గించాలా? ప్రస్తుత నిబంధనలే కొనసాగించాలా? అనేదానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 21న ఈ అంశంపై తుది నిర్ణయం రానుంది.ప్రస్తుతం తెలంగాణలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈసారి కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు విడివిడిగా అందిస్తామని మంత్రుల సబ్ కమిటీ వెల్లడించింది. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు అందిస్తామన్నారు. కొత్త రేషన్‌కార్డుల జారీపై తుది ప్రక్రియ నెలాఖరులోగా పూర్తి చేయనున్నట్లు తెలిసింది. సెప్టెంబర్ 21వ తేదీన మరోసారి కేబినెట్ సబ్ కమిటీ సమావేశం కానుండగా.. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు. అక్టోబర్‌లో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిచనున్నారు.

# హీటెక్కిన ఢిల్లీ పాలిటిక్స్



**న్యూఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కేజ్రీవాల్ విసిరిన క్రేజీ ఛాలెంజ్.. ఢిల్లీ రాజకీయాల్ని హీటెక్కించింది. మద్యం పాలసీ కేసులో అరెస్టయి శనివారమే బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్.. సంచలన ప్రకటన చేశారు. రెండురోజుల్లో రాజీనామా చేస్తా.. కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకుంటా.. ప్రజాక్షేత్రంలో పోరాడి.. కడిగిన ముత్యంలా బైటికొచ్చాకే మళ్లీ ముఖ్యమంత్రి అవుతా.. అరవింద్ కేజ్రీవాల్ విసిరిన ఓపెన్ ఛాలెంజ్ ఇది.ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని కేజ్రీవాల్ చెప్పగానే, వద్దువద్దంటూ నినాదాలు చేశారు ఆమ్‌ఆద్మీ కార్యకర్తలు. కానీ.. దోషిగా పడ్డ మరకను తుడిచేసుకోవాలి.. నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు ఈ పదవి నాకొద్దు అన్నారు కేజ్రీవాల్. నేను అవినీతికి పాల్పడలేదని వాళ్లకూ తెలుసు.. నా పార్టీని చీల్చి, సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నదే వాళ్ల కుట్ర అంటూ బీజేపీపై విరుచుకుపడ్డారు కేజ్రీవాల్.ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఈ నిర్ణయంపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. అరవింద్ కేజ్రీవాల్ రాజకీయాల్లోకి రావడానికి ముందే తాను నిరాకరించానని అన్నారు. 'రాజకీయాల్లోకి వెళ్లొద్దని.. సమాజానికి సేవ చేయాలని, దాంతో గొప్ప వ్యక్తి అవుతారని సూచించినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇద్దరం కలిసి ఉన్నామని, రాజకీయాల్లోకి రావద్దని..సామాజిక సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లో ఉండాలంటూ పదే పదే చెప్పానన్నారు. గతంలో సంతోషం వ్యక్తం చేసిన ఆయన, ఆ తర్వా అతని హృదయంలో ఉన్నది ఇప్పుడు లేదన్నారు.ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో శుక్రవారం తీహార్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్, మరికొద్ది రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సమావేశం ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్యేలను, పార్టీకి చెందిన ఓ నేతను ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారు. ఫిబ్రవరిలో ఢిల్లీలో ఎన్నికలు జరగాల్సి ఉందని, అయితే నవంబర్‌లో మహారాష్ట్రతో పాటు దేశ రాజధానికి కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు కేజ్రీవాల్.ప్రజలు నాకు నిజాయితీ సర్టిఫికేట్ ఇచ్చినప్పుడే ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చుంటానని సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత అగ్నిపరీక్ష ఇవ్వాలనుకుంటున్నానన్నారు. నిజాయితీపరులమని ప్రజలు చెప్పినప్పుడే ముఖ్యమంత్రిని అవుతానని, సిసోడియా ఉప ముఖ్యమంత్రి అవుతారని కూడా ఆయన అన్నారు.అరవింద్ కేజ్రీవాల్ అధికారికంగా సంతకాలు చేయకూడదంటూ బెయిల్ షరతుల్లో పేర్కొంది సుప్రీంకోర్టు. ఈ నేపథ్యంలో తాను సిగ్నేచర్ పవర్ లేని సీఎంగా ఎలా ఉంటారంటూ దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. అధికారాల్లేని ముఖ్యమంత్రిగా ఉండడం కంటే తప్పుకోవడమే బెటరని కేజ్రీవాల్ నిర్ణయించుకున్నారు. దాని ఫలితమే ఈ సంచలన ప్రకటన.ఇక షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ.. ఈ ఏడాది నవంబర్ నెలలోగానే మహారాష్ట్ర అసెంబ్లీతోపాటే ఢిల్లీ అసెంబ్లీకీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు సీఎం కేజ్రీవాల్. అసెంబ్లీని ముందస్తుగా రద్దు చేస్తే.. ఎలక్షన్ కమిషన్ తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి.

# హైడ్రా పవర్స్ అజెండాగా కేబినెట్ భేటీ




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో హైడ్రా దూకుడుతో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని కట్టడాలను హైడ్రా నేలమట్టం చేస్తుంది. ఇప్పటికే 200 ఎకరాలకుపైగా కబ్జా అయిన చెరువులు, కుంటల భూమికి విముక్తి కల్పించింది. బాధితులు కోర్టును ఆశ్రయిస్తున్నా.. కోర్టు తీర్పు వచ్చేలోగా కట్టడాలు నేలమట్టం అవుతున్నాయి. అయితే తాజాగా హైడ్రా చట్టబద్ధతనే ప్రశ్నిస్తూ కొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి, హైడ్రాకు నోటీసులు జారీచేసింది. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆక్రమణలు కూల్చడాన్నీ కోర్టు తప్పు పట్టింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా స్పందించారు. హైడ్రాకు త్వరలో చట్ట బద్ధత వస్తుందని తెలిపారు. క్యాబినెట్ ఆమోదిస్తుందని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెడతారని వెల్లడించారు. రంగనాథ్ చెప్పింది నిజం కాబోతోంది.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈనెల 20న జరుగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు డాక్టర్ బీఆర్ అబేద్కర్ సచివాలయంలో కేబినెట్ భేటీ జరుగుతుంది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగగిన నష్టంపై ప్రధానంగా చర్చిస్తారు. అలాగే కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన పరిహారంపైనా చర్చించే అవకాశం ఉంది. నిధుల కేటాయింపు.. పరిహారం ఏ జిల్లాకు ఎంత ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయిస్తారు. ధరణి స్థానంలో కొత్తగా తెచ్చే భూమాత పోర్టల్‌పై కేబినెట్ నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. మూసీ ప్రక్షాళనపైనా చర్చిస్తారని సమాచారం. బీసీ కులగణనపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ఇక కీలకమైన హైడ్రాకు చట్టబద్ధత, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో బిల్డింగ్ అనుమతులు, ఎన్‌వోసీ జారీలో హైడ్రాను భాగస్వాములను చేయడం వంటి విషయాలపైనా కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. హైడ్రాకు ఇప్పుడు ఉన్న అధికారాలతోపాటు కొత్తగా మరిన్ని అధికారాలు కల్పిస్తారని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా వంద పంచాయతీల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

# భూమి లేని రైతులకుఆర్ధిక సాయం



**నిజామాబాద్ :** తెలంగాణ సర్కార్ రైతన్నలకు మరో గుడ్ న్యూస్ చెప్పనుంది. భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇచ్చే ఆలోచన చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క... మీడియాతో మాట్లాడుతూ ప్రజల చేత, ప్రజల అవసరాల కోసం ఏర్పడిందే ఈ ప్రజాపాలన ప్రభుత్వం అన్నారు. భారత రాజ్యాంగం మేరకు ప్రజాపాలన నడుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాని గౌరవించే ప్రతి ఒక్కరు ప్రజాపాలనను స్వాగతించాలని కోరారు.బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలైందని, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి చూశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అలాంటి పాలనా నుంచి నేడు విముక్తి పొందామన్నారు. ప్రజాపాలనలో అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామన్నారు. రైతులకు పంట బీమా, వ్యక్తిగత ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామన్నారు. దీంతో పాటు సోలార్ పంపు సెట్లతో ఆదాయం వచ్చేలా ప్రణాళికలు వేస్తున్నామన్నారు. అలాగే భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున ఇచ్చే ఆలోచన చేస్తున్నామన్నారు. ఐకేపీ ద్వారా మహిళలు ఆర్గానిక్ ఫార్మిగ్ చేసేలా కృషి చేస్తున్నామన్నారు. పక్కదారి పట్టిన దళిత బంధు యూనిట్లు తిరిగి అమల్లోకి తెచ్చే బాధ్యత అధికారులదే అన్నారు.తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఖరీఫ్ నుంచి సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది. ఇది విప్లవాత్మక నిర్ణయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఖరీఫ్ నుంచి సన్నాలకు 500 రూపాయల బోనస్ అందించనున్నట్లు మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ ఖరీఫ్ నుంచే సన్నాలకు(సన్న రకం ధాన్యం) 500 రూపాయల బోనస్ ను చెల్లించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.సన్న వడ్లకు వానాకాలం నుంచి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు రైతులకు హామీలు ఇచ్చారు. వీటిల్లో రూ.2 లక్షల రైతు రుణ మాఫీ, వరి పంటకు రూ.500 బోనస్. తాజాగా బోనస్ పై ప్రభుత్వం ప్రకటన చేసింది.500 బోనస్....తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఖరీఫ్ నుంచి సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది. ఇది విప్లవాత్మక నిర్ణయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఖరీఫ్ నుంచి సన్నాలకు 500 రూపాయల బోనస్ అందించనున్నట్లు మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ ఖరీఫ్ నుంచే సన్నాలకు(సన్న రకం ధాన్యం) 500 రూపాయల బోనస్ ను చెల్లించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.సన్న వడ్లకు వానాకాలం నుంచి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు రైతులకు హామీలు ఇచ్చారు. వీటిల్లో రూ.2 లక్షల రైతు రుణ మాఫీ, వరి పంటకు రూ.500 బోనస్. తాజాగా బోనస్ పై ప్రభుత్వం ప్రకటన చేసింది.ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి అమలుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ సోమవారం సాయంత్రం ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌదలో సమావేశం అయ్యింది. ఉపసంఘం ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రులు దామోదర్ రాజనరసింహా, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్, లోకసభ సభ్యులు మల్లు రవి, అధికారులు పాల్గొన్నారు.సుప్రీంకోర్టు తీర్పుపై కేబినెట్ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఇప్పటికే అమలులో ఉన్న పంజాబ్, హర్యానా,తమిళనాడులో ఉపసంఘం అధ్యాయనం చేయనుందన్నారు. ఇదే విషయంలో ప్రజాభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించామన్నారు. న్యాయపరమైన అంశాలలో నిపుణుల సూచనలు తీసుకుంటామన్నారు. న్యాయపరంగా ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ఉండేలా పకడ్బందీగా ముందుకు వెళ్తామన్నారు.

# కుర్చీ సెంటిమెంట్ ఫాలో అవుతున్న మహేష్ గౌడ్



**హైదరాబాద్ :** తెలంగాణ కొత్త పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ పగ్గాలు చేపట్టారు. ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశించినప్పటికీ ఈక్వేషన్లు కుదరక టికెట్ దక్కని ఆయన్ని పార్టీ పదవి వరించింది. క్రమంలో మహేష్‌కుమార్ పాటిస్తున్న సెంటిమెంట్ ఆసక్తికరంగా మారింది. మహేష్ గౌడ్ కుర్చీ సెంటిమెంట్ ను చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారట. ఆయనకేంటి కుర్చీ సెంటిమెంట్ అని చర్చించుకుంటున్నారు. తే ఏవరు ఏమనుకుంటే ఏంటి. తనకు అదృష్టం తెచ్చిన కూర్చీని సెంటిమెంట్‌గా ఫాలో అవ్వడానికి ఫిక్స్ అయ్యారాయన. ఎవరి నమ్మకాలు వారివి మరి. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాంధీభవన్లో తాను కూర్చున్న కూర్చినే ఇప్పుడు ఆయన పీసీసీ చీఫ్ ఛాంబర్‌కి మార్పించుకున్నారు. దాంతో ఆ కుర్చీ టాక్ ఆఫ్ గాంధీభవన్ అయిపోయింది. ఆ కుర్చీ వల్లే ఆయనకు అదృష్టం వరించిందిజఆయన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ముఖ్యనేతలతో పాటు ఢిల్లీ పెద్దలు హాజరుయ్యారు పార్టీ పెద్దలు పలువురు హాజరు కానుండటంతో గాంధీ భవన్ లో భారీ ఏర్పాట్లు చేశారు..అవన్నీ రోటీన్‌గా జరిగేవే అయినా ఒక కుర్చీ గురించి హస్తం పార్టీ లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. గాంధీ భవన్‌లో ఉన్న ఓ కుర్చీ కి పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు వీడదీయలేని బంధం ఉందంట. మహేష్ గౌడ్ ఎక్కడ ఉంటే అక్కడ ఆ కుర్చీ ఉండాలట. కుర్చీ వచ్చిన నాటి నుంచి మహేష్ గౌడ్‌కు అన్ని కలసి వచ్చాయని ఆయన సన్నిహితులు అంటున్నారు. దాంతో ఇంతకీ ఆ కుర్చీ కథేంటో తెలుసుకోవాలని ఆందరూ ఆరా తీస్తున్నారు.మహేష్ గౌడ్ ఎన్ఎస్‌యూఐ నుంచి పార్టీలో ఉన్నప్పటికీ ఆ కుర్చీ వచ్చిన తర్వాతే అన్ని కలసి వస్తున్నాయట. ఏ రోజైతే తన ఇంటికి ఆ కుర్చీ వచ్చిందో అనాటి నుంచి రాజకీయాల్లో అన్ని కలసి వచ్చాయని మహేష్ గౌడ్ చెపుతుంటారు. తన ఇంట్లోకి ఆ కుర్చీ రాగానే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ వచ్చిందని సన్నితులతో చెప్తుంటారంట. దాంతో గాంధీ భవన్‌లోని తన ఛాంబర్ లో ఇంటి దగ్గర ఉన్న కుర్చీ తెప్పించుకుని ఇన్ని రోజులు దాంట్లోనే కూర్చున్నారు. ఇప్పుడు పీసీసీ పదవి రావడం తో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏ కుర్చీ లో అయితే కూర్చున్నారో అదే కూర్చిని తన కొత్త చాంభర్‌కు మార్పించుకున్నారు.

# పిల్లల సంరక్షణలో ముందు జాగ్రత్తలు



ప్రపంచంలోకి కొత్తగా అడుగిడిన పసిప్రాణానికి అమ్మే ఓ పెద్ద ప్రపంచం. అమ్మఒడే వారికి సర్వస్వం. అమ్మ చేతి స్పర్శ ఓ గొప్ప ఔషధం. అలాంటి అమ్మకు ఆ పసికూనలు దూరంగా ఉండవలసి వస్తే? ఒకే గుండెచప్పుడు కలిగిన ఆ రెండు ప్రాణాల మధ్య చిన్న ఎడబాటు తప్పని సరైతే? అమ్మ మనసైతే అందరికీ తెలిసిందే కానీ ఆ పసిమనసు ఎంత బాధపడుతుందో, ఆప్రభావం వారిపై ఎంత తీవ్రంగా ఉంటుందో, దాన్ని ఎలా తగ్గించాలో?ప్రతి అమ్మ తప్పకుండా తెలుసుకోవాల్సిన విషయాలు- పుట్టిన పిల్లలకు దాదాపు ఆరునెలల వరకూ అమ్మతోనే జీవితం. ఆ తరువాత నెమ్మదిగా తన పనులరీత్యా, ఉద్యోగ రీత్యా అమ్మ బయటకు వెళ్లడంతో కొంత సమయం విడిగా ఉండటం పసివాళ్లకు కొత్త అనుభవంగా తోస్తుంది. ఉద్యోగాలు చేసే తల్లులకు తమ నెలల పాపలను వదిలి బయటకు వెళ్లటం ఒక తప్పనిసరి పరిస్థితి. ఇలాంటి సమయంలోనే పిల్లల ప్రవర్తన ఒక్కోసారి చాలా ఇబ్బందులకు భయానికి గురిచేస్తుంది. గుక్కపెట్టి గంటల తరబడి ఏడవటం, డాక్టరు దగ్గరకు తీసుకువెళితే అంతా బాగానే ఉంది అనటం, తీరా అమ్మ దగ్గరకు చేరిన తరువాత చక్కగా నిద్రలోకి జారుకోవటం అంతా విచిత్రంగా అనిపిస్తుంటుంది. అవగాహన ఏర్పరచుకోవాలి రోజులో ఎంతో కొంత సమయం పసిపిల్లల్ని విడిచి గడపాల్సి రావటం ఈరోజుల్లో చాలామంది తల్లులకు తప్పనిసరి అయిపోయింది. అయితే ఇలాంటపుడు, వాళ్లకు దూరంగా గడపడానికి ముందే తమ పాపాయి గురించిన కొన్ని అంశాలు తల్లి బాగా గమనించాలి. బాగా ఏడుస్తుందా, ఎప్పుడూ డల్‌గా కనబడుతుందా, ఎక్కువ సమయం ఆపకుండా ఏడుస్తుందా, ఆడిస్తే త్వరగా ఆటల్లో పడి కేరింతలు కొడుతుందా- ఇవన్నీ తల్లికి అవగాహన ఉండాల్సిన విషయాలు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని, ఒకటి రెండు రోజులు నెమ్మదిగా వారికి కనిపించకుండా కొంత సమయం ఉండటం లాంటివి చేసి చూడాలి. ఆ సమయంలో పసివాళ్ల ప్రవర్తన ఏవిధంగా ఉంటుందో అర్థమైపోతుంది. దాన్ని బట్టి వారిని ఎవరికి దగ్గరగా ఉంచాలి, ఎలాంటి సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది, ఏ జాగ్రత్తలు తీసుకోవాలి, వారి ఏడుపును ఆపడానికి ఏ ప్రయత్నం మంచి ఫలితాన్ని ఇస్తుంది అనే విషయాలపై ఒక చక్కని ప్రణాళిక రూపొందించుకోవాలి. దూరమూ అలవాటు కావాలి రోజూ అచ్చి బుచ్చి అంటూ ఎక్కడికీ కదలకుండా కబుర్లాడి ఒక్కసారిగా కనిపించకుండా మీ పనిమీద మీరు వెళ్ళిపోతే అక్కడ ఎంతమందిని కాపలా పెట్టినా మీరు దూరమైన లోటు పసివాళ్లకు పెద్ద బాధనే మిగుల్చుతుంది. పైగా అకస్మాత్తుగా వచ్చిన మార్పు వారి మానసిక స్థాయిమీద కూడా ప్రభావం చూపుతుంది. బాగా అలవాటైన మనిషి ఒక్కసారిగా ఏదైనా ప్రయాణంపై వెళితే ఇంత లోకం తెలిసిన మనకే ఏదో వెలితిగా ఉంటుంది. ఒక్కోసారి ఆ లోటును భరించలేము కూడా. మరి అమ్మ తప్ప వేరేలోకమే అప్పటివరకు ఎరుగని, అప్పుడప్పుడే కాస్త మనుషుల్ని గుర్తుపట్టే దిశగా బుడిబుడి అడుగులు వేస్తున్న ఆ చిన్ని మన సులకు ఒక్కసారిగా అమ్మే కనిపించకుంటే ఎంత వెలితి అనిపిస్తుంది. ఆ? పసివాడికేం తెలు స్తుందిలే! అంటారు చాలామంది. ఏం తెలియదు కాబట్టే చిక్కంతా. అందుకే మరికొన్ని రోజుల్లో మీరు పాపాయిని ఇంటిదగ్గర వదలి వెళుతున్నారనగా, లేదా ఎవరి దగ్గరైనా ఉంచాలనుకుంటున్నా ముందు నుంచే వారికి కొంతదూరాన్ని అలవాటు కానివ్వాలి. కొంత సమయం మిగతా ప్రపంచంతో కూడా ఆడుకోనివ్వాలి. ఎవరికి దగ్గరగా ఉండబోతున్నారో వారికి ఆ పసివాళ్లను దగ్గర చేయాలి. వాళ్లు ఏడ్చినపుడు పరిగెత్తుకెళ్ళి ఎత్తుకొని ముద్దాడే మీరు?ఆ పసిపాపాయిని మీరు ఎవరిదగ్గర వదిలి వెళ్లాలను కుంటున్నారో వారితో చేయించి ఏడుపు ఆపుతున్నారా లేదా గమనించాలి. గుర్తుంచుకోండి ?య ఆరునెలల వయసు రాగానే పిల్లల్ని అప్పుడప్పుడూ బేబీ సిట్టర్‌లో కూర్చోబెట్టడం చేయండి. అలా చేయడం పిల్లలకు విడిగా ఉండటంపై అనుభవాన్ని నేర్పినట్టే అవుతుంది. సంవత్సరం వయసు దాటిన దగ్గరనుంచి చిన్న చిన్న ఆటలు వారికి నేర్పించండి. వారంతట వారే చాలా సమయం మిమ్మల్ని మరచి ఆడుకోవడానికి ఇది దోహదపడుతుంది. ?య మూడు నాలుగు సంవత్సరాల వయసులో స్కూలు వాతావరణానికి ముందర నేర్చుకునే విషయాలు వారికి పరిచయం చేయండి. కొత్త వ్యక్తులను పరిచయం చేసి వారితో కలిసిపోయే అలవాటుకు దగ్గరచేయండి.

# లక్ష్యసాధనే జీవిత పరమార్థం



ప్రతి వ్యక్తి జీవితానికి తప్పనిసరిగా ఒక గమ్యం ఉండి తీరుతుంది. గమ్యం అంటే ఓ మనిషి చేరవలసిన స్థానం. ఇక్కడ స్థానం అంటే సాధించదలచుకున్న లక్ష్యం అని అర్థం. ఆ గమ్యాన్ని, లక్ష్యాన్ని మనం ముందుగానే నిర్దేశించుకోవాలి. ఆ లక్ష్య సాధనకు అతడు ఏం చేయాలో గమనించడమే ప్రస్తుత ప్రధాన సారాంశం. గమ్యాన్ని చేరుకోవడాన్ని విజయం సాధించడం అంటారు. దీనినే ఆశయసాధన అని కూడా అంటారు. ఈ లక్ష్యసాధన కృషేమానవ్ణణ్ణి ఉత్తేజితుణ్ణి చేస్తుంది. జీవితం మీద ఆశను, విజయాన్ని సాధించాలనే తృష్ణను రేకెత్తిస్తుంది. గమ్యం అంటే జీవితంలో చేరాల్సిన చరమస్థానం. అక్కడికి చేరాలంటే వ్యక్తికి అత్యంత కృషి, సాధన, శక్తి, సామర్థ్యం, పట్టుదల ఉండాలి. ఆశలు, ఆశయాలు అందరికీ ఉంటాయి. అయితే వాటిని సాధించగల సామర్థ్యం కొందరికే ఉంటుంది. ప్రయత్నించినా అది కొందరికే సాధ్యపడుతుంది. లక్ష్యసాధనకు ముఖ్యంగా మూడు విషయాలు తెలుసుకోవాలి మనం సాధించదలచిన గమ్యం (లక్ష్యం) ఆశయం నిర్దిష్టంగా ఉండాలి (స్పెసిఫిక్) మన గమ్యం సాధనాయోగ్యంగా అవగాహనకు లోనై ఉండాలి. యథార్థమైనదిగా ఉండాలి. ప్రకృతి సిద్ధంగా, న్యాయబద్ధంగా, ఆచరణ యోగ్యంగా ఉండాలి. దానిని మనం స్పష్టంగా దర్శించగలిగి ఉండాలి. మనకి మన గమ్యం చేరడానికి ఎంతకాలం పడుతుందో తెలియాలి. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు మన దగ్గర సిద్ధంగా ఉండాలి. గమ్యం చేరడానికి స్పష్టంగా కాలనిర్ణయం చేసుకోవాలి. ఆ కాలపరిమితిలోనే మనం మన లక్ష్యాన్ని సాధించగలగాలి. అందుకు అవసరమైన ఆలోచనలను ఆచరణ యోగ్యంగా రూపొందించుకోవాలి. ఆవేశాలతో అనుకున్న గమ్యం చేరలేం. సక్రమమైన ప్లానింగ్ అవసరం. అవలక్షణాలు ఏమిటి? మనం చేసే పనిలో ఏర్పడే అతి స్వల్ప విషయాలను విస్మరించడం. ఆ స్వల్ప లోటుపాట్లే తరువాత పెద్ద లోపాలుగా మారి మనకు అవరోధాలు కలిగిస్తాయి. కనుక స్వల్ప విషయాలను కూడా అతిశ్రద్ధగా గమనించాలి. మనకు పోటీగా మరొకరు వస్తున్నారేమో అనే ఆలోచన మనస్సులో రానీయకూడదు. ఎవరూ ఎవరికీ భయపడకూడదు. మనం ఎవరికీ తీసిపోకూడదు. స్వార్థపరత్వం, అవిధేయత, అసహనం, ఆధిపత్య భావన ఉండకూడదు. ఇతరులపై చులకన భావం ఉండకూడదు. ఎల్లప్పుడూ సద్భావన కలిగి ఉండాలి. మీ లక్ష్యసిద్ధికి భిన్నంగా మీరు ఏపనిని తల పెట్టకూడదు. ఎలాంటి పరిస్థితిలోనూ ఈ ధ్యేయం సడలకూడదు. డీవియేషన్ పనికిరాదు. మీరనుకున్నది సాధించే వరకు విశ్రమించకూడదు. ఆహారం మితంగా తీసుకోవాలి. నిద్ర మితంగా ఉండాలి. జయం సాధించదలచినపుడు అపజయాల వైపు దృష్టి సారించకూడదు. మీ విజయ సాధనకు మీరేం చేస్తున్నారో వివరాలను ఎప్పటికప్పుడు ప్రతిరోజూ ఒక డైరీలో రాసుకోవటం అలవాటు చేసుకోవాలి. మీరు ఏ మేరకు మీ లక్ష్యానిసాధించారో గమనించుకుంటూ ఉండాలి. మీరు మీ విధి నిర్వహణలో అపుడపుడు కొంత విశ్రాంతిని తీసుకోవడం అవసరం. అవిశ్రాంతంగా చేసే పనులు అపజయాల పాలయ్యే ప్రమాదం ఉంది. అందుకే మనసుకు రిలాక్సేషన్ కావాలి.

# నియమాలే విజయ సోపానాలు



కొందరు తమ నేపథ్యం దృష్ట్యా చదువ్ణులో సాధించిన ఫలితాల కారణంగా విజయం సాధించలేమని అనుకుంటూ ఉంటారు. ఎవరైనా విజయం సాధించగలరు. మనస్ఫూర్తిగా విశ్వసించాలి. ప్రణాళి కాబద్ధమైన ఆచరణను పట్టుదలతో కొనసాగించాలి. ఏం చేస్తే సాధించగలరో, ఆ ప్రయత్నాలను ప్రారంభించాలి. ఇలా చేస్తే ఎవరైనా సరే జయాన్ని సాధించగలరు. కృషితో నాస్తి దుర్భిక్షం. విజయం సాధించగలవారు తప్పులు చేయరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. విజయాన్ని సాధించగలవారు సైతం, మనందరిలాగానే తప్పులు చేస్తే చెయ్యవచ్చు కానీ, వారు తప్పులను సరిదిద్దుకుంటారు. చేసిన తప్పులను మళ్లీ చేయరు. నిరంతర దిద్దుబాటు వారిని విజయపథం వైపు నడిపిస్తుంది. వారానికి ఉన్న 168 గంటల్లో కనీసం 80, 90 గంటలు పని చేయగలిగితే తప్ప విజయాన్ని పొందలేరు. మనం ఎన్ని గంటలు పని చేశాము అనేదాని కన్నా, ఎలా పని చేసాము? సరైన పనులు చేసామా? లేదా? సరిగ్గా చేసామా? లేదా? అనే విషయాలు నిర్ణయాత్మకమవ్ణతాయి. ఖచ్చితమైన నియమాల్ని, సూత్రాలను అమలు పరిస్తేనే విజయం వరిస్తుంది. నియమాలు, సూత్రాలు ఎవరు ఏర్పాటు చేశారు? ప్రతి పరిస్థితిలోనూ ప్రత్యేకత ఉండవచ్చు. కొనిన సందర్భాలలో సూత్రాలను పాటించవలసిన అవసరం ఉండవచ్చు. ఇతర సందర్భాలలో మీకై మీరు పూనుకుని ప్రత్యేక సూత్రాలను, నియమాలను నిర్ణయించవలసిన అవసరం ఏర్పడవచ్చు. మీ ప్రయత్నంలో మీరింకెవరి సహాయ, సహకారాలైనా స్వీకరిస్తే, అది మీ విజయం కింద పరిగణించకూడదు. విజయ సాధన శూన్యంలో సాధ్యమా? మీ విజయానికి దోహదపడేవారి సహాయం స్వీకరించడంలో ఏ మాత్రమూ సంశ యించవద్దు. అలా మంచివారికి సహాయపడేవారు ఎందరో ఉంటారు. విజయం పొందాలంటే అదృష్టం ఉండటం తప్పనిసరా? బహుశా విజయం సాధించటానికి కొంత అదృష్టం అవసరమే కావచ్చు. కానీ ఆ కొంత అదృష్టం కన్నా ఎన్నో రెట్లు మిన్నగా కష్టపడి పని చేసే మనస్తత్వం తదేక దీక్షతో కృషి చేసే ఏకాగ్రత, క్రమశిక్షణ, పట్టుదల, విజ్ఞానం, కళాకౌశలం, నైపుణ్యాలను సార్థకంగా అమలు చేసే సామర్థ్యం తప్పనిసరిగా అవసరమవ్ణతాయి. చాలా డబ్బు సంపాదిస్తే అది విజయం కింద పరిగణించాలా? అంటే, విజయం అనేది చాలా అంశాలకు వర్తిస్తుంది. డబ్బు కేవలం అందులో ఒక అంశం మాత్రమే. డబ్బు ప్రధానమైనదీ కాదు, ప్రప్రథమమైనదీ కాదు. అందరికీ తెలిసినప్పుడే దానిని విజయంగా పరిగణించాలా? అంటే ? మీరు ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు. ఎంతోమంది చేత మీరు సాధించిన విజయానికి ఎన్నో ప్రశంసలు పొందవచ్చు. కానీ, మీ ఒక్కరికి మాత్రమే తెలిసినంత మాత్రాన మీ నిజమైన విజయం, విజయం కాకుండా ఉంటుందా? గుర్తింపుల కోసం వెంపర్లాడనక్కరలేదు.

# నిరంతరం పరిమళంగా



శరీరతత్వాన్ని బట్టి కొందరి శరీరం స్నానం చేసిన కొద్దిసేపటికే చమట వాసన వ్యాపిస్తుంది. ఇలాంటి వారు నలుగురిలోకి వెళ్లాలంటే న్యూనతకు గురవ్ణతుంటారు. ఈ సమస్య నుంచి బయటపడి, శరీరం సుగంధాల వాసనను వెదజల్లాలంటే- ?య ఒక శుభ్రమైన కాటన్ వస్త్రాన్ని సబ్బునీళ్లతో తడిపి చర్మపు ముడతల్లో రుద్దితే బాక్టీరియా నిర్మూలన సమర్థవంతంగా జరుగుతుంది. ఒకవేళ సమస్య తీవ్రంగా ఉంటే ఒక బాత్‌టబ్‌లో నీళ్లు నింపి మూడుకప్పుల టొమాటో రసం కలిపి పావుగంట పాటు శరీరాన్ని నాననివ్వాలి. స్నానం చివర్లో నీళ్లకు మంచిగంధం నూనె లేదా మరేదైనా అరోమా నూనెను చేర్చితే రోజంతా చర్మం తాజాగా ఉంటుంది. ?య ఆల్కహాల్ లేదా వైట్ వెనిగర్ లేదా యాపిల్ సిడర్ వెనిగర్‌ని బాహుమూలల్లో డియోడరెంట్ మాదిరిగా దూదితో అద్దుకోవాలి. వీటి వాసన కొద్ది నిముషాల్లోనే ఆవిరైపోయి చర్మం రోజంతా తాజాగా ఉంటుంది. ?య మొక్కజొన్న పిండిని వంటసోడాను సమ పాళ్లలో కలిపి సువాసన కోసం మంచిగంధం నూనె కొన్ని చుక్కలు చేర్చి పొడిచర్మంమీద పౌడర్‌లా ప్రయోగించాలి. అవసరమనుకుంటే దీనిని బేబీ టాల్కం పౌడర్‌తో కలిపి ప్రయోగించవచ్చు. ?య వెల్లుల్లి, ఉల్లి, మసాలాలు, కెఫిన్ ఉత్పత్తులు వంటివి శారీరక జీవక్రియను వేగవంతం చేసి చమటను పెంచుతాయి. దోసకాయ తోటకూర, వంటివి తీసుకోవాలి, నీరు ఎక్కువ తాగాలి.

# కాఫీలో పొంచి ఉన్న డేంజర్



మనసుకు ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని కలిగించే వస్తువులకు మనిషి తేలికగా లొంగిపోతాడు. కాఫీకి మానవజాతి దాసోహం అవడానికి కారణం ఇదే. కారణం ఏదైనాగానీ, దక్షిణ భారతదేశం కాఫీ తాగే అలవాటు వలన మనం మదరాసీలుగా ముద్రపడిపోయాం. కాఫీ ఒళ్లునొప్పుల్ని, బద్ధకాన్ని పోగొట్టి, వేడిని తగ్గిస్తుంది. నాడీమండలానికి ఉత్తేజాన్నిస్తుంది. నిద్ర కల్గి ఉల్లాసంగా ఉంటుంది. బడలికను పోగొడుతుంది. జలుబు, పడిశభారం, దగ్గు, ఆయాసాలకు మంచిది. పాలు కలపకుండా, చిక్కటి డికాషన్‌ని బ్లాక్ కాఫీ పేరుతో తాగితే విరేచనాలౌతాయి. కాని అలవాటుపడ్డ వారికి మలబద్ధకం, పైత్యం కడుపులో మంటల్ని తెచ్చిపెడుతుంది. వీర్యనష్టాన్ని చేస్తుంది. శరీరం ఎండుకుపోతుంది. గుండెదడ పెరుగుతుంది. మధుమేహం, కామెర్లు వంటి రోగాలకు కారణమై శరీరం లోపలి సున్నితమైన అవయవాల్ని చెడగొడుతుంది. బెడ్ కాఫీగా, ఖాళీ కడుపున కాఫీ తాగితే, జీర్ణాశయానికి సంబంధించిన అవయవాలన్నీ దెబ్బతింటాయి. ఫలహారం తర్వాత కాఫీ కొంత వరకు నయం. పాతబెల్లం కాఫీకి విరుగుడు.

# బ్రెడ్, బీట్‌రూట్ బోండా



కావలసినవి బీట్‌రూట్-పావుకిలో, బ్రెడ్‌స్లైసులు-12, జీడిపప్పు -100గ్రా, ఓట్స్-కప్పు అల్లంవెల్లుల్లి ముద్ద-ఒక టేబుల ్‌స్పూన్, పచ్చిమిర్చి-నాలుగు, ఉప్పు-సరిపడా నూనె-వేయి ంచడానికి సరిపడా, పుదీనాతురు ము-ఒక టేబుల్‌స్పూన్ తయారుచేసే విధానం బీట్‌రూట్ పొట్టుతీసి ఉడికించుకో వాలి. బాణలిలో నూనె వేయకుండా జీడిపప్పు, ఓట్స్ వేసి వేయించి తీయాలి. తరువాత బాణలిలో కొద్దిగా నూనె వేసి అల్లంవెల్లుల్లి ముద్ద వేసి వేయించాలి. మళ్లీ జీడిపప్పు, ఓట్స్ వేసి వేయించాలి. అవి వేగాక ఉడికిన బీట్‌రూట్ ముక్కల్ని చిదిమివేయాలి. ఇప్పుడు పచ్చిమిర్చి ముద్ద, ఉప్పు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని ఉండలుగా చేసుకోవాలి. రెండు బ్రెడ్‌స్లైసులు తీసుకుని అంచులు కత్తిరించి నీళ్లలో ముంచి బాగా పిండాలి. రెండింటి మధ్యలో బీట్‌రూట్ పూర్ణాన్ని పెట్టి దానిచుట్టూ బ్రెడ్ ముక్కలు వచ్చేలా గుండ్రంగా చేయాలి. ఇలాగే అన్నీ చేసుకుని కాగిన నూనెలో వేయించి తీయాలి. ఇవి పిల్లలకు ఆరోగ్యకరమైన స్నాక్స్.

# అనుసరిస్తేనే సంప్రదాయం తెలిసేది!

చిప్స్, నూడిల్స్, బర్గర్లు, పిజ్జాలు, పేస్ట్రీలు తెలిసినంతగా మిగిలిన ఆహార పదార్థాల గురించి ఏ మాత్రం తెలియదు ఇప్పటి పిల్లలకు. ఫాస్ట్‌ఫుడ్ మీదున్న క్రేజు మన సంప్రదాయ వంటలమీద ఉండడం లేదు. కారణం నేటి జీవన విధానం, తీరికలేని తల్లిదండ్రులు పిల్లలకు చిటికెలో దొరికే ఆహారపదార్థాలను కొనిపెడుతున్నారే గానీ భవిష్యత్తులో వారి ఆరోగ్యంపై అవి చూపించే చెడు ప్రభావాల గురించి ఆలోచించడం లేదు. 'ఇంట్లోచేసేవి వారికి నచ్చడం లేదు అని చెప్పి వారి తప్పును కప్పేసు కుంటున్నారు తప్ప చిన్ననాటి నుంచే వంటపనుల్లో మీ చిన్నారులనూ భాగస్వాములను చేస్తే పనులతో పాటు రుచులనూ అలవాటు చేసినట్టవు తుంది. వంటల్లో వాడే పదార్థాల గురించీ తెలుసుకునే అవకాశం వారికి కలుగుతుంది. ఆసక్తిని గమనించాలి పెద్దవారి ఇష్టాలు, సమయాన్ని బట్టి ఇంట్లో తయారుచేసే వాటినే పిల్లలు తినడం అలవాటు చేసుకుంటుంటారు. ఎప్పుడయితే స్కూల్లో నలుగురితో కలిసి తినడం మొదలు పెడతారో స్నేహితుల టిఫిన్ బాక్సుల్లో చూసిన పదార్థాల గురించి ఇంట్లో ఆరా తీస్తుంటారు. ఆ ఆసక్తిని ప్రోత్సహించాలి. వారు అడిగినవి చేయాలంటే వాటికి ఏమేం కావాలో వివరించాలి. ముఖ్యంగా కూరగాయల లేదా పండ్ల మార్కెట్‌కు వెళ్లేటపుడు వారిని వెంట తీసుకువెళ్లాలి. అక్కడ వారు ఎప్పుడూ చూడని, లేదా పుస్తకాల్లో మాత్రమే చూసిన పండ్ల, కూరగాయల మీద ఆసక్తిగా అడుగుతుంటారు. వాటి గురించి వారికి మరీ బోర్ కొట్టేలా కాకుండా రుచి గురించి, హెల్త్ గురించి చెప్పి, ఇంకా తెలుసుకోవాలనుంటే నెట్‌లో సెర్చ్ చేయమని చెప్పండి. వారు ఇష్టపడే చైనీస్ వంటల గురించి తెలుసుకొని అవి ఇంట్లో ఎలా తయారు చేసుకోవచ్చో వారి చేత్తో చేయించాలి. ఇలా చేస్తే ఉత్సాహంగా చేయడమే కాదు తాము తయారు చేసినవి తినడానికి కూడా ఉత్సాహం చూపిస్తారు. కొత్తకూరగాయలు ? రుచులు సూపర్ మార్కెట్లలో, వెజిటబుల్ మార్కెట్లలో దొరికే రెడ్ క్యాబేజ్, జుకుని, బ్రకోలీ, రంగు రంగుల సిమ్లా మిర్చి, బేబీకార్న్ లేదా చిన్న సైజులో ఉన్న కూరగాయల్ని వారికి పరిచయం చేయండి. ఇవే కాదు మన ప్రాంతంలో దొరకని ఎన్నో పళ్లను చూపించి వాటి రుచిని అలవాటు చేయాలి. పిల్లలు మనతో లేనప్పుడు కూడా కొన్ని కొత్త కూరగాయల్ని తీసుకువెళ్లి చూపించాలి.

# ఎడిబుల్ ఆయిల్ దిగుమతి సుంకం పెంపు.. ఎమ్మార్పీ ధర పెరగనుందా?



ఇటీవల ప్రభుత్వం ఎడిబుల్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని పెంచింది. ఆ తర్వాత రిటైల్ ధరను పెంచవద్దని ఎడిబుల్ ఆయిల్ ప్రాసెసర్లను కోరింది. తక్కువ ఛార్జీలతో పంపే ఎడిబుల్ ఆయిల్ తగినంత స్టాక్ అందుబాటులో ఉండడమే దీనికి కారణం. ఆహార మంత్రిత్వ శాఖ తక్కువ సుంకంతో దిగుమతి చేసుకున్న స్టాక్ సులభంగా 45-50 రోజుల వరకు ఉంటుందని, అందువల్ల ఇటీవల ప్రభుత్వం ఎడిబుల్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని పెంచింది. ఆ తర్వాత రిటైల్ ధరను పెంచవద్దని ఎడిబుల్ ఆయిల్ ప్రాసెసర్లను కోరింది. తక్కువ ఛార్జీలతో పంపే ఎడిబుల్ ఆయిల్ తగినంత స్టాక్ అందుబాటులో ఉండడమే దీనికి కారణం. ఆహార మంత్రిత్వ శాఖ తక్కువ సుంకంతో దిగుమతి చేసుకున్న స్టాక్ సులభంగా 45-50 రోజుల వరకు ఉంటుందని, అందువల్ల ప్రాసెసర్లు గరిష్ట రిటైల్ ధరను అంటే ఎమ్మార్పీను పెంచకుండా ఉండాలని పేర్కొంది. దేశీయ నూనె గింజల ధరలకు మద్దతుగా గత వారం కేంద్రం వివిధ ఎడిబుల్ ఆయిల్స్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని పెంచింది. ఈ నెల 14 నుంచి అమల్లోకి రానున్న క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ప్రాథమిక కస్టమ్ డ్యూటీని సున్నా నుంచి 20 శాతానికి పెంచారు. దీంతో ముడి చమురుపై సుంకం 27.5 శాతానికి పెరిగింది. అదనంగా రిఫైన్డ్ పామాయిల్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్, రిఫైన్డ్ సోయాబీన్ ఆయిల్‌పై ప్రాథమిక కస్టమ్ డ్యూటీని 12.5 శాతం నుండి 32.5 శాతానికి పెంచారు. రిఫైన్డ్ ఆయిల్‌లపై ఎఫెక్టివ్ డ్యూటీని 35.75 శాతానికి పెంచారు. మంగళవారం ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా అధ్యక్షతన సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్, సోయాబీన్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ధరల వ్యూహంపై చర్చించారు.

# లోన్ యాప్‌ల గురించి ఇవి తెలుసుకోకపోతే మోసపోతారు.




వ్యక్తిగత రుణాలు బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు మంజూరు చేస్తాయి. అయితే ఈ రోజుల్లో క్రెడిట్‌బీ, లెండింగ్‌కార్ట్, పేటీఎం, మనీట్యాప్, గ్రో వంటి అనేక ఫిన్‌టెక్ కంపెనీలు కూడా యాప్‌ల ద్వారా వ్యక్తిగత రుణ సేవలను అందిస్తున్నాయి. మీరు ఈ లోన్ యాప్‌లలో ఒకదాని నుంచి రుణం తీసుకోవాలని ఆలోచిస్తున్నట్లయితే, గుర్తుంచుకోవలసిన కొన్ని ముఖ్యమైన అంశాలు కొన్ని ఉన్నాయి. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో.. డబ్బు అవసరాలను తీర్చేందుకు పర్సనల్ లోన్(వ్యక్తిగత రుణం)లు బాగా ఉపకరిస్తాయి. వివాహమైనా, హాలీడే ట్రిప్ లేదా అత్యవసరమైనా పర్సనల్ లోన్ బాగా ఉపకరిస్తుంది. బ్యాంకర్లు ఈ లోన్లను విరివిగా మంజూరు చేస్తున్నారు. అలాగే కొన్ని ప్రైవేటు యాప్స్ కూడా ఈ లోన్లు మంజూరు చేస్తున్నాయి. ఈ విధానాన్ని ఫిన్‌టెక్ ప్లాట్ ఫారం అని పిలుస్తున్నారు. ఇలాంటి ప్లాట్ ఫారం నుంచి నగదు తీసుకునే సమయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు చెబుతున్నారు. వారికి షేర్ చేసే సమాచారం విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అధిక వడ్డీలు, హైడ్ చేసిన ఉంచిన చార్జీలు, పెనాల్టీలు తదితరాలు లోన్లు మంజూరైన తర్వాత ఉంటాయని చెబుతున్నారు. ఏమాత్రం లోన్ చెల్లింపుల్లో ఇబ్బంది ఎదురైనా.. రికవరీ విధానం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని, దీనిపై అనేక ఫిర్యాదులు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలని వివరిస్తున్నారు. వాటి గురించి తెలుసుకుందాం.

యాప్ ఆధారిత లోన్లు..

వ్యక్తిగత రుణాలు బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు మంజూరు చేస్తాయి. అయితే ఈ రోజుల్లో క్రెడిట్‌బీ, లెండింగ్‌కార్ట్, పేటీఎం, మనీట్యాప్, గ్రో వంటి అనేక ఫిన్‌టెక్ కంపెనీలు కూడా యాప్‌ల ద్వారా వ్యక్తిగత రుణ సేవలను అందిస్తున్నాయి. మీరు ఈ లోన్ యాప్‌లలో ఒకదాని నుంచి రుణం తీసుకోవాలని ఆలోచిస్తున్నట్లయితే, గుర్తుంచుకోవలసిన కొన్ని ముఖ్యమైన అంశాలు కొన్ని ఉన్నాయి. అవేంటంటే..

ఆర్బీఐ గుర్తింపు ముఖ్యం..

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) రుణాలు అందించడానికి అధికారం కలిగిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ల (ఎన్‌బీఎఫ్‌సీలు) జాబితాను ప్రచురించింది. మీరు రిజిస్టర్డ్ ఎన్‌బీఎఫ్‌సీ లేదా అధీకృత ఎన్‌బీఎఫ్‌సీతో భాగస్వాములైన ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ నుంచి మాత్రమే లోన్ తీసుకోవాలి. లోన్ పొందే ముందు, ఆ యాప్ ఆర్బీఐచే గుర్తించబడిందని, రుణాలను అందించడానికి చట్టబద్ధంగా అనుమతించబడిందని ధ్రువీకరించుకోండి. ప్లే స్టోర్లో ఎక్కువ యాప్ డౌన్‌లోడ్లు ఉన్నాయి కదా అని దానిని గుడ్డిగా నమ్మకూడదు.

కస్టమర్ సర్వీస్..

2023 ఆర్థిక సంవత్సరంలో, నకిలీ రుణ యాప్‌లపై 1,062 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది అప్రమత్తంగా ఉండాల్సిన ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఇంకా, అద్భుతమైన కస్టమర్ సేవను అందించే ప్లాట్‌ఫారమ్‌ను ఎంచుకోవడం చాలా కీలకం. డిజిటల్ యాప్‌ల ద్వారా రుణాలను సులభంగా పొందవచ్చు. సమస్యల విషయంలో కస్టమర్ సర్వీస్‌ను పొందడం చాలా ముఖ్యం. ప్లాట్‌ఫారమ్‌లో కస్టమర్ సేవా విభాగం లేకుంటే, ఏవైనా సమస్యలను పరిష్కరించడం సవాలుగా ఉండవచ్చు.

డేటా గోప్యత.. యాప్ మీ వ్యక్తిగత సమాచారాన్ని రక్షిస్తుందని, డేటా గోప్యతా నిబంధనలకు కట్టుబడి ఉందని నిర్ధారించుకోండి.

సమాచారంలో పారదర్శకత.. యాప్ వడ్డీ రేట్లు, ఫీజులు మరియు రీపేమెంట్ నిబంధనల గురించి స్పష్టమైన, పారదర్శక వివరాలను అందించాలి. వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేయండి.

# క్రెడిట్ కార్డులకు సూపర్ ప్రత్యామ్నాయం.. దీనితో డబ్బుల్లేకుండా షాపింగ్ చేయొచ్చు..




పేదరికం, తక్కువ ఆదాయం తదితర అంశాలు దీనికి కారణమవుతాయి. ఇలాంటి వారందరి కోసం బైనౌ పేమెంట్ లేటర్ (బీఎన్‌పీఎల్) అనే ఆప్షన్ అందుబాటులోకి వచ్చింది. వివిధ యాప్, బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు ఈ సదుపాయం కల్పిస్తున్నాయి. దీని ద్వారా ప్రజలు తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చు. డబ్బులను తర్వాత కట్టవచ్చు. ప్రతి ఒక్కరికీ తమ జీవన ప్రయాణంలో వివిధ రకాల వస్తువులు అవసరమవుతాయి. వాటిని కొనుగోలు చేసే అవకాశం అందరికీ లేకపోవచ్చు. సామాన్య, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో తమ అవసరాలను వాయిదా వేసుకుంటారు. పేదరికం, తక్కువ ఆదాయం తదితర అంశాలు దీనికి కారణమవుతాయి. ఇలాంటి వారందరి కోసం బైనౌ పేమెంట్ లేటర్ (బీఎన్‌పీఎల్) అనే ఆప్షన్ అందుబాటులోకి వచ్చింది. వివిధ యాప్, బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు ఈ సదుపాయం కల్పిస్తున్నాయి. దీని ద్వారా ప్రజలు తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చు. డబ్బులను తర్వాత కట్టవచ్చు. ఈ పేమెంట్ విధానం చాలా సులభంగా ఉంటుంది. దీని ఈఎంఐలకు ఎలాంటి అదనపు చార్జీలు ఉండవు, ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డులు, లోన్లకు ప్రత్యామ్నాయంగా బీఎన్ పీఎల్ విధానం బాగా పాపులర్ అయ్యింది. అంటే డబ్బులు లేకపోయినా షాపింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. దీని వల్ల కలిగే లాభ, నష్టాలు ఇలా ఉన్నాయి.

అనుకూల అంశాలు..

కొనుగోలు శక్తి పెరుగుదల.. బీఎన్ పీఎల్ విధానంలో ఖాతాదారులు తక్షణమే ఉత్పత్తులు, సేవలను కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుంది. వాటికి డబ్బులను కాలక్రమీణా చెల్లిస్తారు. దీని వల్ల కొనుగోలు శక్తి పెరిగి, మార్కెట్ పుంజుకుంటుంది. తక్కువ ఆదాయం ఉన్నవారు కూడా తమ అవసరాలకు అనుగుణంగా వస్తువులను కొనుగోలు చేసుకుంటారు. వారి అవసరాలు తీరడంతో పాటు మార్కెట్ లో అమ్మకాలు పెరుగుతాయి.

సౌలభ్యం.. బీఎన్ పీఎల్ విధానానికి దరఖాస్తు ప్రక్రియ సులువుగా ఉంటుంది. కనీస డాక్యుమెంటేషన్ సరిపోతుంది. తక్షణమే ఆమోదం లభిస్తుంది. అవసరమైనప్పుడు క్రెడిట్ పొందడం సులభం అవుతుంది.

వడ్డీ.. బీఎన్ పీఎల్ సేవలు ఖాతాదారులకు చాలా అనుకూలంగా ఉంటాయి. సకాలంలో చెల్లింపులు చేసిన వారికి వడ్డీ రహిత కొనుగోళ్లు అందిస్తాయి. సాంప్రదాయ క్రెడిట్ కార్డులతో పోల్చితే ఈ విధానం చాలా ఉపయోగంగా ఉంటుంది.

ఫ్లెక్సిబుల్ రీపేమెంట్ ఆప్షన్లు.. వీటిలో సౌకర్యవంతమైన రీపేమెంట్ ప్లాన్లు ఉంటాయి. వినియోగదారులు తమ ఆర్థిక పరిస్థితికి బాగా సరిపోయే నిబంధనలను ఎంచుకోవడానికి వీలుంటుంది.

మెరుగైన ఆర్థిక నిర్వహణ.. వస్తువులను కొనుగోలు చేసినప్పుడు ఏక మొత్తంలో కాకుండా కాలక్రమీణా డబ్బులు చెల్లించే అవకాశం ఉండడంతో ఆర్థిక ప్రణాళికకు ఇబ్బంది ఉండదు.

ప్రతికూలతలు..

ఖర్చు పెరిగే అవకాశం.. బీఎన్ పీఎల్ విధానం ఉండడం వల్ల అవసరం లేని వస్తువులను కూడా కొనుగోలు చేసే ప్రమాదం ఉంది. దీనివల్ల ఖర్చులు పెరిగిపోతాయి. అది మీ ఆర్థిక ప్రణాళికను దెబ్బతీస్తుంది. ఈ విధానంలో అవసరమైన మేరకే కొనుగోళ్లు జరుపుకోవాలి.

జరిమానాలు.. వాయిదాలను సకాలంలో చెల్లించకపోతే ఆలస్య రుసుములు, భారీ ఫీజులు పడే అవకాశం ఉంది.

క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం.. బీఎన్ పీఎల్ ను తరచూ ఉపయోగించడం, లేదా తప్పుగా నిర్వహించడం వల్ల క్రెడిట్ స్కోర్ పై ప్రతికూల ప్రభావం పడుతుంది. చెల్లింపులు తప్పిపోయినా, ఆలస్యమైనా ఇబ్బందులు కలుగుతాయి.

నియంత్రణ.. బీఎన్ పీఎల్ పథకాలు కొత్తవి కావడంతో వాటిపై నియంత్రణ తక్కువగా ఉంటుంది. వీటి వల్ల వినియోగదారులు దోపిడీకి గురయ్యే అవకాశం కూడా ఉంది.

నిబంధనలు.. కొన్ని సార్లు బీఎన్ పీఎల్ సేవలకు సంబంధించి సంక్లిష్ట నిబంధనలు, షరతులు ఉంటాయి. వినియోగదారులు వాటిని పూర్తి చదివి, అవగాహన చేసుకోవడం చాలా అవసరం.

# దేశ ఎగుమతి అధోగతి దేశీయ




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 : దేశీయ ఎగుమతులు దారుణంగా పడిపోయాయి. గత నెలలో ఏకంగా 9.3 శాతం క్షీణించాయి. గడిచిన 13 నెలల్లో ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఆగస్టులో ఆయా దేశాలకు భారత్ నుంచి జరిగిన ఎగుమతుల విలువ 34.71 బిలియన్ డాలర్లకే పరిమితమైంది. మరోవైపు వివిధ దేశాల నుంచి భారత్‌కు వచ్చిన దిగుమతుల విలువ 3.3 శాతం పెరిగి 64.36 బిలియన్ డాలర్లకు ఎగిసింది. ఇది రికార్డుస్థాయి కావడం గమనార్హం. దీంతోనే వాణిజ్య లోటు సైతం 10 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 29.65 బిలియన్ డాలర్లను తాకింది. ఈ మేరకు మంగళవారం విడుదలైన కేంద్ర ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఆగస్టులో దేశంలోకి పసిడి, వెండి దిగుమతులు పెద్ద ఎత్తున జరిగాయి. వీటిలో బంగారం విలువ 10.06 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే నెలలో 4.93 బిలియన్ డాలర్లుగానే ఉన్నది. అలాగే వెండి దిగుమతులు 727 మిలియన్ డాలర్లకు ఎగిశాయి. నిరుడు 159 మిలియన్ డాలర్లే. దీంతో దేశీయ దిగుమతులు మొత్తంగా పెరగడానికీ ఇవి దోహదం చేశాయి. నిజానికి దేశీయ దిగుమతుల్లో క్రూడాయిల్ వాటానే ఎక్కువ. దేశ ఇంధన అవసరాల్లో 80 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. కానీ పెట్రోలియం ధరలు తక్కువగా ఉండటంతో ముడి చమురు దిగుమతులు ఈ ఆగస్టులో 11 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయి. క్రిందటి ఏడాది ఆగస్టుతో చూస్తే ఇది 32.38 తక్కువ. కానీ ఇదే స్థాయిలో బంగారం, వెండి దిగుమతులుండటం.. ఈసారి వాణిజ్య లోటును ఎగదోసింది. అయితే కస్టమ్స్ సుంకాల కోత, పండుగ సీజన్ డిమాండ్ వల్లే ఈ స్థాయిలో గోల్డ్, సిల్వర్ ఇంపోర్ట్స్ జరిగాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అంటున్నది. కస్టమ్స్ సుంకాల తగ్గింపు.. స్మగ్లింగ్, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలను తగ్గుముఖం పట్టేలా చేసిందని వాణిజ్య కార్యదర్శి సునీల్ భరత్‌వాల్ చెప్తున్నారు. ఈ ఏడాది జూలైలో ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి దించిన సంగతి విదితమే. సరిహద్దుల్లో కుస్తీ.. వాణిజ్యంలో దోస్తీ అన్నట్టుగా చైనాతో కేంద్ర ప్రభుత్వం వైఖరి సాగుతున్నది. గత నెల చైనాకు భారత్ నుంచి ఎగుమతులు 22.44 శాతం పతనమై 1 బిలియన్ డాలర్లకు పరిమితమైతే.. చైనా నుంచి భారత్‌కు దిగుమతులు 15.55 శాతం పెరిగి 10.8 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ ఏడాది ఏప్రిల్-ఆగస్టు మధ్య చైనాకు భారతీయ ఎగుమతులు గతంతో చూస్తే 8.3 శాతం దిగజారి 5.8 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయి. కానీ చైనా నుంచి భారత్‌కు దిగుమతులు 10.96 శాతం ఎగబాకి 46.65 బిలియన్ డాలర్లను తాకాయి. దీంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య లోటు 35.85 బిలియన్ డాలర్లుగా ఉన్నది. 2013-14 నుంచి 2017-18 వరకు అలాగే 2020-21లో భారత్‌కు చైనానే అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఇక అమెరికా, యూఏఈ, సింగపూర్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, నేపాల్, బెల్జియం, టర్కీ దేశాలకూ భారత్ నుంచి ఎగుమతులు గత నెల పడిపోయాయి. ఇదే సమయంలో యూఏఈ, స్విట్జర్లాండ్, కొరియా, జపాన్, థాయిలాండ్, వియత్నాం, తైవాన్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతులు పెరిగాయి. మొత్తానికి అంతర్జాతీయ ఆర్థిక మందగమనం, ఎర్ర సముద్రం సంక్షోభం.. భారతీ ఎగుమతుల్ని దెబ్బతీశాయని కేంద్రం తాజా పరిస్థితులను వెనకేసుకొస్తున్నప్పటికీ, ఇతర దేశాల నుంచి భారత్‌కు దిగుమతులు పెరగడం.. దేశీయ తయారీ రంగాన్ని వెక్కిరిస్తోందని పలువురు ఆర్థిక నిపుణులు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# కస్టమర్లకు రిలయన్స్ దివాలి గిఫ్ట్.. ఏడాది పాటు ఉచితంగా 5జీ ఇంటర్ నెట్..




రిలయన్స్ జియో తన వినియోగదారులకు దీపావళి ధమాకా ఆఫర్ ను ప్రకటించింది. తన యూజర్లకు ఏడాది పాటు ఉచితంగా జియో ఎయిర్ ఫైబర్ సేవలను, ఏడాది పాటు వార్షిక మొబైల్ రీచార్జిని అందించనుంది. అదనపు ఖర్చు లేకుండా హై స్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం అందిస్తోంది. ఈ ఆఫర్ వ్యవధి సెప్టెంబర్ 18 నుంచి నవంబర్ 3 వరకు ఉంటుంది. పండగల సీజన్ ప్రారంభం కావడంతో మార్కెట్ ను అనేక ఆఫర్లు ముంచెత్తుతున్నాయి. వివిధ రకాల తగ్గింపు ధరలతో జోరుగా విక్రయాలు జరుగుతున్నాయి. కొనుగోలుదారులను ఆకట్టుకునేందుకు వివిధ దుకాణాల యజమానులు భారీ డిస్కౌంట్లు ఆఫర్ చేస్తున్నారు. పండగల షాపింగ్ చేసే వారితోమార్కెట్ కళకళలాడుతోంది. ఈ నేపథ్యంలో రిలయన్స్ జియో తన వినియోగదారులకు దీపావళి ధమాకా ఆఫర్ ను ప్రకటించింది. తన యూజర్లకు ఏడాది పాటు ఉచితంగా జియో ఎయిర్ ఫైబర్ సేవలను, ఏడాది పాటు వార్షిక మొబైల్ రీచార్జిని అందించనుంది. అదనపు ఖర్చు లేకుండా హై స్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం అందిస్తోంది. ఈ ఆఫర్ వ్యవధి సెప్టెంబర్ 18 నుంచి నవంబర్ 3 వరకు ఉంటుంది. రిలయన్స్ జియో అందిస్తున్న ఆఫర్ ను పొందటానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఏదైనా రిలయన్స్ డిజిటల్ లేదా మై జీయో స్టోర్ లో రూ.20 వేల కంటే ఎక్కువ కొనుగోలు చేసే వినియోగదారులకు ఈ ఆఫర్ వర్తిస్తుంది. వీరు ఏడాది పాటు ఉచితంగా ఎయిర్ ఫైబర్ కనెక్షన్ అందుకుంటారు. అలాగే ఇప్పుటికే జియో ఎయిర్ ఫైబర్ వినియోగిస్తున్న వారు రూ. 2,222తో మూడు నెలల దీపావళి ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే ఈ ఆఫర్ కు అర్హులవుతారు. వీరితో పాటు జియో ఫైబర్ వినియోగదారులు కూడా వన్ టైమ్ అడ్వాన్స్ రీఛార్జ్ చేయడం ద్వారా ఈ ప్రయోజనం పొందుతారు. ఆఫర్ లో భాగంగా వినియోగదారులు 2024 నవంబర్ నుంచి 2025 అక్టోబర్ వరకూ ప్రతి నెలా ఒక్క కూపన్ చొప్పున 12 కూపన్లు పొందుతారు. ప్రతి కూపాన్ వినియోగదారుడి యాక్టివ్ జియో ఎయిర్ ఫైబర్ ప్లాన్ విలువతో సరిపోతుంది. రిలయన్స్ డిజిటల్, మైజియో, జియో పాయింట్, జియో మార్ట్ లతో వీటిని రీడిమ్ చేసుకోవచ్చు. ఇందుకోసం వినియోగదారులు దాన్ని స్వీకరించిన 30 రోజులలోపు ఎలక్ట్రానిక్స్‌పై రూ. 15వేలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు చేయాలి. రిలయన్స్ జియో తన ఫైబర్ బ్రాండ్ బ్యాండ్ సర్వీస్ ను మరింత ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా జియో వార్షిక మొబైల్ రీఛార్జ్ ప్లాన్ ఒక ఏడాది పాటు ఉచితంగా అందజేయనుంది. కొత్తగా ఎయిర్ ఫైబర్ ప్లాన్‌కి సైన్ అప్ చేయడం ద్వారా వినియోగదారులు ఈ ఆఫర్ పొందవచ్చు. 365 రోజులు చెల్లుబాటులో ఉండే రూ.3,599 విలువైన వార్షిక మొబైల్ రీఛార్జ్ ప్లాన్‌ను ఉచితంగా అందుకుంటారు.




# గ్యాంగ్ గ్యాంగ్ గ్యాంగ్‌స్టర్స్




కథానాయకులు ఒకప్పుడు రాముడు మంచి బాలుడు తరహా పాత్రలు మాత్రమే చేయడానికి ఆసక్తి చూపేవారు. ఆ తర్వాత గ్రే షేడ్స్ ఉన్న పాత్రలకు సైతం సై అని బాక్సాఫీస్‌కు కళ తెచ్చారు. 1970 దశకంలో మొదలైన ఈ హడావుడి. ఇప్పటికీ ఎవర్‌గ్రీన్ ఫార్ములాగా వెండితెరను ఏలుతోంది. డాన్.. గ్యాంగ్‌స్టర్.. బూట్ లెగ్గర్ ఇలా ఎన్ని పేర్లతో ఈ పాత్రలు తెరపైకి వచ్చినా.. కథానాయకులు మాత్రం ఈ రోల్‌లో ఒక్కసారి అయినా కనిపించాలని కోరుకుంటుంటారు. కొందరు కథానాయకులు అయితే ఇదే తరహా పాత్రలకు బ్రాండ్‌గా మారిన సందర్భాలూ అనేకం. అలా త్వరలో వెండితెరపై తళుక్కుమననున్న గ్యాంగ్‌స్టర్ పాత్రధారులెవరో ఓ లుక్కేద్దాం. సుజీత్ దర్శకత్వంలో పవన్‌కల్యాణ్ నటిస్తున్న చిత్రం 'దే కాల్ హిమ్ ఓజీ'. ఇందులో పవన్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. జపాన్..కోల్‌కతా నేపథ్యంలో సాగే ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాపై అంచనాలు ఇప్పటికే పీక్స్‌లో ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా గ్లింప్స్ విడుదలై సినిమా ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రేక్షకులకు హింటిచ్చింది. ఇది వరకే 'బాలు', 'పంజా' చిత్రాలలో పవన్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను మొదట ఈ నెల 27న విడుదల చేయాలనుకున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా పవన్ ఎన్నికవ్వడం.. ఆయన రాజకీయాలకే ఎక్కువ సమయం కేటాయిస్తుండడంతో ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందనేది దానిపై మేకర్స్ నుంచి అప్‌డేట్ లేదు. తమిళ నటుడు అజిత్ ఇప్పటివరకూ ఎన్నో పాత్రల్లో కనిపించారు. అయితే, గ్యాంగ్‌స్టర్ పాత్రలతో ఆయన తనకంటూ విశేష గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఇప్పటికే 'బిల్లా', 'బిల్లా 2', 'గ్యాంబ్లర్' వంటి పలు చిత్రాల్లో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి మెప్పించారు. ఇప్పుడు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఇందులోనూ ఆయన గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్స్ సినిమాలో అజిత్ పాత్రలో ఎన్నో వేరియేషన్స్ ఉంటాయనే హైప్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా వచ్చే ఏడాది విడుదల కానుంది.

8 ఖురేషీ అబ్రహంగా

మలయాళ నటుడు మోహన్‌లాల్ నటించిన దాదాపు అరడజనుకుపైగా సినిమాల్లో ఆయన గ్యాంగ్‌స్టర్‌గా కనిపించారు. 2019లో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో మోహన్‌లాల్ నటించిన చిత్రం 'లూసీఫర్'. ఆయన ఇందులో సినిమా మొదటి నుంచి చివరి వరకు స్టీఫెన్ గట్టుపల్లి అనే రాజకీయనాయకుడి పాత్రలో కనిపిస్తారు. సినిమా ఎండ్ క్రెడిట్స్‌లో ఆయన గ్యాంగ్‌స్టర్ ఖురేషీ అబ్రహంగా కనిపించి ప్రేక్షకులను థ్రిల్ చేస్తారు. ఇప్పుడు ఖురేషీ పాత్రపై 'లూసీఫర్'కు సీక్వెల్‌గా 'ఎల్ 2 ఎంపురాన్' అనే చిత్రం వస్తోంది. ఎంపురాన్ అంటే రాజుకు ఎక్కువ.. దేవుడికి తక్కువ అనే అర్థం వచ్చేలా తెరకెక్కుతోన్న ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి.

8 డెడ్లీ డాన్‌గా

తమిళ సినిమాల్లో డాన్ పాత్రను పోషించాలంటే టక్కున గుర్తొచ్చే నటుల్లో సూపర్‌స్టార్ రజనీ ఒకరు. ఆయన ఇది వరకే 'రంగా', 'బిల్లా', 'బాషా' 'కాలా' 'కబాలి' వంటి చిత్రాల్లో గ్యాంగ్‌స్టర్‌గా అదరగొట్టారు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'కూలీ'. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాలో రజనీకాంత్ డెడ్లీ డాన్‌గా కనిపించనున్నారు. గోల్డ్ స్మగ్లింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కే ఈ చిత్రంలో నాగార్జున 'సైమన్' అనే విలన్ పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

8 రోలెక్స్‌గా..

తమిళ నటుడు సూర్య ప్రతీ చిత్రంతో తన వైవిధ్యమైనన నటనతో అలరిస్తుంటారు. తను ఎంచుకునే పాత్రల్లో ఎన్నో షేడ్స్ చూపించే ఆయన.. ఇది వరకే 'ఆరు', 'నంద', 'సికందర్' సినిమాల్లో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి రాణించారు. ఇప్పుడు ఆయన లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా.. 'విక్రమ్' సినిమా క్లైమాక్స్‌లో 'రోలెక్స్'గా కనిపించిన సంగతి తెలిసిందే. ఆయన తెరపై కనిపించింది ఐదు నిమిషాలే అయినా.. ఆ కొద్దిసేపటికే థియేటర్లు 'రోలెక్స్'.. 'రోలెక్స్' అంటూ దద్దరిల్లాయి. 'రోలెక్స్' క్యారెక్టర్‌తో రెండు సినిమాలను ప్లాన్ చేస్తున్నారు లోకేశ్. ఈ సినిమాల్లోనే కాకుండా ఆయన.. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రంలోనూ గ్యాంగ్‌స్టర్‌గా మెరవనున్నారు. ఈ సినిమా వర్కింగ్ టైటిల్ 'సూర్య 44'. అలాగే, సుధా కొంగర దర్శకత్వంలో నటిస్తున్న చిత్రంలోనూ సూర్య గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారని టాక్.

8 పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామా

తమిళ నటుడు కార్తీ కూడా ఓ గ్యాంగ్‌స్టర్ చిత్రంలో నటిస్తున్నారు. 'కార్తీ 29' వర్కింగ్ టైటిల్‌గా తమిళ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో ఆయన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నారు. కార్తీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామా వచ్చే ఏడాది ప్రేక్షకులను పలకరించనుంది.

# ఘనంగా "సీఎం పెళ్లాం" సినిమా టీజర్ రిలీజ్ ఈవెంట్

జయసుధ, సుమన్, ఇంద్రజ, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "సీఎం పెళ్లాం". ఈ చిత్రాన్ని ఆర్.కే సినిమాస్ బ్యానర్ పై బొల్లా రామకృష్ణ నిర్మిస్తున్నారు. దర్శకుడు గడ్డం వెంకట రమణరెడ్డి రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో "సీఎం పెళ్లాం" సినిమా టీజర్ లాంఛ్ కార్యక్రమం సోమవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు గడ్డం వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ – ఈ రోజు మా సినిమా సీఎం పెళ్లాం టీజర్ లాంఛ్ ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. రాజకీయ నేపథ్యంతో సాగే మంచి సందేశాత్మక చిత్రమిది. ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తూనే ఆలోచింపజేస్తుంది. మనం ఒకే ఒక్కడు సినిమాలో ఒక్కరోజు ముఖ్యమంత్రి కావడం చూశాం. మా మూవీలో సీఎం పెళ్లాం సమాజానికి మంచి చేసేందుకు ముందుకొస్తే ఎలా ఉంటుందనేది చూపిస్తున్నాం. చాలా మంచి ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు. నిర్మాత బొల్లా రామకృష్ణ మాట్లాడుతూ – దర్శకుడు గడ్డం వెంకటరమణ రెడ్డి గారు ఒక మంచి స్క్రిప్ట్ నాకు వినిపించారు. వెంటనే మూవీ స్టార్ట్ చేశాం. రాజకీయ నేపథ్యంతో సాగే సినిమా ఇది. మహిళా సాధికారత గురించి కూడా కంటెంట్ ఉంటుంది. సుమన్ గారు, ఇంద్రజ, అజయ్ గారితో మూవీ చేయడం హ్యాపీగా ఉంది. ఒక మంచి ప్రయత్నం చేశాం. మీరు సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం. అన్నారు. నటుడు సుమన్ మాట్లాడుతూ – సీఎం పెళ్లాం సినిమాలో నేను పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ చేశాను. రొటీన్ కు భిన్నమైన పాత్రలో కనిపిస్తా. చాలా మంచి స్క్రిప్ట్ ఇది. డైరెక్టర్ వెంకటరమణారెడ్డి పూర్తి స్క్రిప్ట్ తో ప్రతి డీటెయిల్ తో రెడీ అయ్యి సినిమా చేశారు. ఆయన డెడికేషన్ నాకు నచ్చింది. నాతో పాటు ఇంద్రజ, అజయ్ ప్రధాన పాత్రలు చేశారు. అజయ్ మంచి నటుడు, అతను ఇంకా గొప్ప పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నా. ఇంద్రజ గతంలో నాతో పాటు హీరోయిన్ గా నటించింది. ఆమెతో మళ్లీ మూవీ చేయడం హ్యాపీగా ఉంది. చాలా మంచి ఆర్టిస్టులు ఈ సినిమాకు కుదిరారు. మన రాజకీయ, బ్యూరోక్రాట్ వ్యవస్థను ప్రశ్నిస్తూ ఒక మంచి మూవీ చేశారు దర్శకుడు గడ్డం వెంకటరమణ రెడ్డి. ఈ సినిమాకు మీ సపోర్ట్ అందిస్తారని ఆశిస్తున్నా. అన్నారు. నటి ఇంద్రజ మాట్లాడుతూ – సుమన్ గారితో ఎన్నో మూవీస్ చేశాను. ఆయన మంచి మనసు అప్పుడు ఇప్పుడూ ఒకేలా ఉంది. ఆయన అప్పటికే స్టార్ హీరో అయినా కొత్త హీరోయిన్ గా వచ్చిన నాతో ఎంతో గౌరవంగా మాట్లాడేవారు. సీఎం పెళ్లాం క్యారెక్టర్ లో సీఎం భార్య పాత్రలో నటించాను. ఈ పాత్రను నేను చేయగలను అని నాకు అవకాశం ఇచ్చిన దర్శకుడు గడ్డం వెంకటరమణరెడ్డికి థ్యాంక్స్ చెబుతున్నా. ఇదొక ప్రత్యేకమైన సినిమా. మంచి సందేశాన్ని ఇస్తుంది. దర్శకుడు బౌండెడ్ స్క్రిప్ట్ తో రూపొందించారు. ఈ సినిమాలో అజయ్ గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఈ టీజర్ లాంఛ్ కు వచ్చి సపోర్ట్ చేస్తున్న అలీ గారికి థ్యాంక్స్. అలాగే ఈ సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు. నటుడు అజయ్ మాట్లాడుతూ – సుమన్ గారు నా గురించి ఎంతో గొప్పగా చెప్పారు ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నా. సీఎం పెళ్లాం సినిమాలో నేను లీడ్ రోల్ చేశాను. ఇది మెసేజ్ ఓరియెంటెడ్ మూవీ. పాలిటిక్స్ ఇలా ఉంటే బాగుంటుంది, ఇలా ఉంటే సమాజానికి




మంచి జరుగుతుంది అని చెప్పే చిత్రమిది. అలాగే మహిళా సాధికారత గురించి కూడా మా డైరెక్టర్ చూపించారు. మా డైరెక్టర్ గడ్డం వెంకటరమణ రెడ్డి గారి మంచితనం నన్ను ఆకట్టుకుంది. ఆయన నాకు క్లోజ్ ఫ్రెండ్ అయ్యారు. ఇంద్రజ గారు ఈ సినిమాలో హీరో అని చెప్పాలి. ఒక మంచి మూవీ చేశాం. మీరంతా ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు. నటుడు అలీ మాట్లాడుతూ – దర్శకుడు గడ్డం వెంకటరమణ రెడ్డి దర్శకత్వం మీద ప్యాషన్ తో ఇండస్ట్రీకి వచ్చాడు. 20 ఏళ్ల కిందట ప్రకాష్ రాజ్ గారితో ఓ సినిమా రూపొందించాడు. ఆ తర్వాత యూఎస్ఏ వెళ్లిపోయాడు. అక్కడ బాగా స్థిరపడ్డాడు. కానీ సినిమా మీద ప్యాషన్ ఉండనీయదు కదా మళ్లీ వచ్చాడు. సీఎం పెళ్లాం అనే మంచి మూవీ రూపొందించాడు. ఈ సినిమా ఆయనకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా. అన్నాడు. నటి స్వాతి మాట్లాడుతూ – సీఎం పెళ్లాం సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్. ఈ సినిమాలో ఓ మంచి రోల్ చేశాను. నేను వరుణ్ సందేశ్ కుర్రాడు మూవీలో ఆయనకు చెల్లిగా నటించా. ఆ తర్వాత ఇండస్ట్రీకి దూరమై చదువు, ఉద్యోగంలో స్థిరపడ్డా. మళ్లీ ఈ మూవీతో ఇండస్ట్రీకి రావడం సంతోషంగా ఉంది. అన్నారు. నటుడు ఘర్షణ శ్రీనివాస్ మాట్లాడుతూ – సీఎం పెళ్లాం సినిమాలో మంచి రోల్ చేశాను. ఈ మూవీ షూటింగ్ టైమ్ లో మా ఆర్టిస్టులు ఎవరినీ ఇబ్బందులు పెట్టలేదు దర్శకుడు గడ్డం వెంకటరమణ రెడ్డి గారు. ఆయన చాలా క్లారిటీగా మూవీ రూపొందించి మమ్మల్ని రోజు సెట్ నుంచి అనుకున్న టైమ్ కంటే ముందే పంపించేవారు. సీఎం పెళ్లాం సినిమా మీ అందరినీ ఆకట్టుకుంటుంది. అన్నారు. నటుడు సురేష్ కొండేటి మాట్లాడుతూ – ఈ సినిమాలో నేను హోం మంత్రి పాత్రలో నటించాను. పొలిటికల్ నేపథ్యంతో సాగే ఒక మంచి చిత్రమిది. ఈ చిత్రంలో ఇంద్రజ, సుమన్, అజయ్ గారితో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. డైరెక్టర్ గడ్డం వెంకటరమణ రెడ్డి గారికి, ప్రొడ్యూసర్ బొల్లా రామకృష్ణ గారికి థ్యాంక్స్. అన్నారు. నటీనటులు – జయసుధ, సుమన్, ఇంద్రజ, అజయ్, ఘర్షణ శ్రీనివాస్, మురళీధర్, ప్రీతి నిగమ్, రూపా లక్ష్మి, స్వాతి, తదితరులు

# ఈ సినిమాలో.. ఒక్క ఫైటింగ్ లేదు



తాను నటించిన 'మెయ్యళగన్' (తెలుగులో సత్యం సుందరం) ఒక్క యాక్షన్ సన్నివేశం లేని పక్కా కమర్షియల్ చిత్రమని హీరో కార్తీ అన్నారు. 2డి ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై సూర్య, జ్యోతిక దంపతులు కలిసి నిర్మించారు. '96' ఫేం ప్రేమ్‌కుమార్ దర్శకుడు. సీనియర్ నటులు అరవింద్ స్వామి, రాజ్‌కిరణ్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీదివ్య హీరోయిన్‌గా ఇతర పాత్రల్లో దేవదర్శిని, జేపీ తదితరులు నటించారు. ఈ నెల 27న సినిమా విడుదల నేపథ్యంలో చిత్ర ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో కార్తీ మాట్లాడుతూ, 'ఈ స్క్రిప్టు చదివేటపుడే నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ప్రతి ఒక్కరికీ ఒక తపన ఉంటుంది. దీపావళి, సంక్రాంతి ఇలా ముఖ్యమైన పండుగలకు తమతమ సొంతూళ్ళకు వెళ్తారు. ఆ సమయంలో చెన్నై నగరం బోసిబోయి కనిపిస్తుంది. అలాంటి ఒక మంచి కథ. ఈ సినిమా అంతా అరవింద్ స్వామిని హింసించే పాత్ర' అని అన్నారు. అనంతరం అరవింద్ స్వామి మాట్లాడుతూ, 'ఇందులో నన్ను దృష్టిలో ఉంచుకుని నా పాత్ర రాసిన దర్శకుడికి ధన్యవాదాలు. ఇది నా జీవిత కథ. ఈ స్టోరీ నన్ను అంతలా ప్రభావితం చేసింది. సినిమా విడుదలైన తర్వాత అన్ని విషయాలు మాట్లాడుతాను. కార్తీతో షూటింగ్ సమయంలోనే కాదు.. నిజ జీవితంలోనూ మంచి సంబంధాలున్నాయన్నారు. దర్శకుడు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ, '96' చిత్రం తర్వాత ఇపుడే మీడియా ముందుకు వచ్చాను. గత యేడాది నవంబరు నెలలో షూటింగ్ ప్రారంభించి, సెప్టెంబరులో అంటే ఒక యేడాది కాలంలోనే రిలీజ్ చేస్తున్నాం. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో విద్వేషపూరిత కామెంట్స్ పెరిగి పోతున్నాయి. వీటికి ప్రేమ ఫుల్‌స్టాఫ్ పెడుతుంది. ఈ చిత్రం ప్రేమను పంచే మూవీ అన్నారు. క్రమంగా తమిళ భాష మన నుంచి దూరమైపోతుందని అందుకే ఈ మూవీ టైటిల్ నుంచి ప్రతి విషయంలోనూ తమిళంకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఆ తర్వాత హీరోయిన్ శ్రీదివ్య, సంగీత దర్శకుడు గోవింద్ వసంత్ ఇతర టెక్నీషియన్లు ప్రసంగించారు.

# నల్లని చీరలో ఆయేషా గ్లామర్ ట్రీట్



టాలీవుడ్ లో కొత్త తరం తారగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న ఆయేషా ఖాన్, తన అందం, అభినయం, మరియు గ్లామర్ ప్రెజెన్స్ తో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. బాలీవుడ్ లో మొదటగా అడుగు పెట్టినప్పటికీ, తెలుగులో చేసిన సినిమాల వల్ల క్రేజ్ మరింత పెరిగింది. మొదట్లో చేసిన కొన్ని సినిమాలు పెద్దగా వర్కౌట్ కాకపోయినా, ఆయేషా సోషల్ మీడియా ద్వారా తన గుర్తింపుని పెంచుకుంటూ ముందుకు సాగింది. ప్రస్తుతం ఆమె ఇన్ స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో యాక్టివ్ గా ఉండి, తన లేటెస్ట్ ఫోటోషూట్లతో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా, ఆమె ఇటీవల చీరలో చేసిన ఫోటోషూట్ ఫ్యాన్స్ ను ఆశ్చర్యపరిచింది. సాధారణగా గ్లామర్ పోజులతో ఫోటోలు షేర్ చేసే తారలకు విరుద్ధంగా, ఆయేషా చీరలో సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్ లో ఫ్యాన్స్ ను కట్టిపడేసింది. నల్లని చీరలో ఆమె ఇచ్చిన సాఫ్ట్ లుక్స్, సింపుల్ హెయిర్ స్టైల్ నెటిజన్లను ఆకట్టుకోవడంతో పాటు, ఆమెను ఒక ట్రెండింగ్ సెలబ్రిటీగా నిలబెట్టాయి. అభిమానులను అలరించడమే కాకుండా, సినిమాల్లో తనకు తగ్గ పాత్రలు దొరకడం ద్వారా తక్కువ సమయంలోనే మంచి గుర్తింపును పొందింది. గ్లామర్ మాత్రమే కాదు, తన సహజమైన నటనతో కూడా ఆమె ఆకట్టుకుంటోంది. టాలీవుడ్ లో ప్రత్యేక ఫ్యాన్ బేస్ సృష్టించుకున్న ఆమె, రాబోయే కాలంలో మరిన్ని అవకాశాలు దక్కించుకుంటుందనే అంచనాలు వేస్తున్నారు. సినిమాల్లో ప్రాధాన్యత కలిగిన పాత్రలు కాకపోయినా, ప్రత్యేక సాంగ్స్ మరియు సైడ్ రోల్స్ లో నటిస్తూ ఆమె తన ప్రతిభను నిరూపించుకుంది. బాలీవుడ్ బిగ్ బాస్ సీజన్–17లో పాల్గొని మరింత ప్రజాదరణ పొందిన ఆయేషా, అక్కడ కూడా తన ప్రత్యేకతను చాటుకుంది. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్టులలో బిజీ అయిన ఆమె, దుల్కర్ సల్మాన్ వంటి స్టార్ హీరోలతో కూడా నటిస్తోంది. అలాగే లిస్టులో వెబ్ సిరీస్ కూడా ఉన్నట్లు సమాచారం. మరి రాబోయే రోజుల్లో అమ్మడు ఇంకా ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి.

# ఈ క్రేజీ హీరోయిన్‌ను గుర్తు పట్టారా? ఇటీవలే వంద కోట్ల బ్లాక్ బస్టర్..



పై ఫొటోలో స్టైలిష్ డ్రెస్ లో క్యూట్ గా పోజులిస్తోన్నఅమ్మాయిని గుర్తు పట్టారా? టాలీవుడ్ లో ఈ భామ ఇప్పుడు క్రేజీ హీరోయిన్. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్న ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది. ఈ పాటికే అర్థమై ఉంటుంది మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో? యస్.. ఈ ముద్దుగుమ్మ మరెవరో కాదు.. ఇటీవల సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకున్న ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె తాజాగా ఈ ఫొటోను ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేసింది. ఈ పోస్టుకు ఒక విశేషముంది. అదేంటంటే.. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఇప్పుడీ సినిమా రిలీజై 5 ఏళ్లు గడిచాయి. ఈ సందర్భంగా తన కెరీర్ కు మంచి పునాదినిచ్చిన గ్యాంగ్ లీడర్ సినిమా గురించి చెబుతూ ఇలా ఆసక్తికరమైన పోస్ట్ పెట్టింది ప్రియాంక. ఈ సందర్భంగా తనకు అవకాశమిచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపింది. కాగా గ్యాంగ్ లీడర్ తర్వాత శర్వానంద్ తో కలిసి 'శ్రీకారం' సినిమా చేసింది ప్రియాంక. అలాగే పలు తమిళ్ సినిమాల్లోనూ మెరిసింది. సూర్య, శివకార్తికేయన్ లాంటి స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడి దృష్టంతా పవన్ కల్యాణ్ ఓజీ సినిమాపైనే ఉంది.

# 47 స్థానాల్లో 19 కమలం పోటీయేనా..ముందే హ్యాండ్స్ అప్పా




**శ్రీనగర్ :** దాదాపు 10 సంవత్సరాల తర్వాత జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయి. 2014లో జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు నిర్వహించారు. ఆ ఎలక్షన్స్ లో పీడీపీ 28 సీట్లు గెలిచింది. భారతీయ జనతా పార్టీ 25 అసెంబ్లీ స్థానంలో ఘన విజయం సాధించింది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో పిడిపి, బిజెపి కలిసి సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.. అయితే ఆ తర్వాత విభేదాలు పొడ చూపడంతో పీడీపీ, భారతీయ జనతా పార్టీ కటీఫ్ చెప్పుకున్నాయి. నేతలు ఎవరి దారి వారు చూసుకున్నారు. ఆ తర్వాత భారతీయ జనతా పార్టీ ట్రిబుల్ తలాక్ ను రద్దు చేసింది. అదే జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో గణనీయమైన మార్పును చూపించింది. ఆ తర్వాత ఆర్టికల్ 370 ని రద్దు చేసింది. అది జమ్మూ కాశ్మీర్లో పెను సంచలనానికి కారణమైంది. దీంతో ఈసారి జరిగే ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. జమ్ము కాశ్మీర్లో ప్రజలకు మెరుగైన భద్రత కల్పించామని.. స్వేచ్ఛ వాయువులు పీల్చుకునే అవకాశం ఇచ్చామని..లాల్ చౌక్ లో జాతీయ జెండాను ఎగరవేశామని బిజెపి నాయకులు చెబుతున్నారు.. మరోవైపు అమర్ నాథ్ యాత్రలో భక్తులకు భద్రత కల్పించాల్సిన దుస్థితి నెలకొందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇలా సవాళ్లు, ప్రతి సవాళ్ల మధ్య తొలి దశలో ఎన్నికలు జరుగుతున్నాయి. తొలి దశలో 24 సెగ్మెంట్లకు ఎలక్షన్స్ నిర్వహిస్తున్నారు.. 24 సెగ్మెంట్లలో 16 కాశ్మీర్ వ్యాలీలో ఉన్నాయి. మిగతా ఎనిమిది జమ్మూ కాశ్మీర్ డివిజన్లో ఉన్నాయి.జమ్ము కాశ్మీర్లో జరిగే ఎన్నికల్లో కమలం పార్టీకి కష్టకాలం ఎదురవుతోందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. కాశ్మీర్ లోయలో 47 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. 19 మంది అభ్యర్థులను మాత్రమే బిజెపి పోటీలోకి దింపింది. అంటే 28 స్థానాలలో బిజెపి పోటీ చేయడం లేదు. వాస్తవానికి ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్లో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని బిజెపి నాయకులు అంటున్నారు. అని వాస్తవ పరిస్థితి అలా లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. శ్రీవల్లి పార్లమెంటు ఎన్నికల్లో జంబుకాశ్మీర్ రాష్ట్రంలో బిజెపి అభ్యర్థులను పోటీలో నిలపలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో సగం కంటే తక్కువ స్థానాలలో అభ్యర్థులను పోటీలో ఉంచడంపై రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.." ముందుగా మేము ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేదు. టికెట్ ఇచ్చినా మీరు ఎన్నికల్లో నెగ్గే పరిస్థితి లేదు. ఇది మా పార్టీ అధిష్టానం నుంచి మాకు వ్యక్తమైన సందేశం. అందువల్లే మాకు చాలా ఇబ్బందిగా ఉంది. బలహీనంగా ఉన్న స్థానాలలో అభ్యర్థులను నిలిపే అవకాశం లేదని పార్టీ అధిష్టానం నిర్ణయించిందని" పేరు రాయడానికి ఇష్టపడని బిజెపి నాయకుడు పేర్కొన్నారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కాశ్మీర్ లోయలో అభ్యర్థులను పోటీలో ఉంచలేదు. ఇక జంబులోని రెండు పార్లమెంట్ స్థానాలను బిజెపి దక్కించుకుంది. జమ్ము కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2019లో రద్దు చేసింది. ఆ సమయంలో కాశ్మీర్ లోయలో చాలా రోజులు నిరసనలు వ్యక్తమయ్యాయి. సమ్మెలు చోటుచేసుకున్నాయి. ఆందోళనలో తగ్గించడానికి భద్రత దళాలు బందోబస్తు పటిష్టం చేశాయి..ఆర్టికల్ 370 ని రద్దు చేసిన తర్వాత కాశ్మీర్ లోయలో శాంతి ఏర్పడిందని.. సాధారణ జీవితం ఏర్పడిందని బిజెపి ప్రకటించింది. లోయ ప్రాంతంలో తీవ్రవాదుల కదలికలు తగ్గిపోయాయని.. ప్రజలు స్వేచ్ఛ జీవితానికి అలవాటు పడుతున్నారని వివరించండి. ఈ ఏడాది మార్చి నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీనగర్ ప్రాంతంలో పర్యటించారు. ర్యాలీ నిర్వహించారు.. అయినప్పటికీ ఆ ప్రాంతంలో బిజెపి అభ్యర్థులను నిలబెట్టలేదు. ఏకంగా 28 స్థానాలలో అభ్యర్థులను నిలపకపోవడం సరికొత్త విశ్లేషణలకు కారణమవుతోంది. ఇదే విషయంపై బిజెపి జమ్ము కాశ్మీర్ అధికార ప్రతినిధి అల్తాఫ్ ఠాకూర్ స్పందించారు. " అసెంబ్లీ ఎన్నికలు మాకు ఒక పరీక్ష లాంటివి. ప్రస్తుత పరిస్థితుల్లో మేము విజయం సాధిస్తే వచ్చే కాలంలో పోటీలో దిగుతాం. కాశ్మీర్ లోయలో కమలం వికసిస్తుందని నమ్మకం మాకుంది. ఏడు స్థానాలను గెలుచుకుంటామని భావిస్తున్నాం. తక్కువమంది అభ్యర్థులను నిలపడం మా వ్యూహాల్లో ఒకభాగమని"ఆయన వివరించారు.

# రష్యాలో కొత్త పిలుపు జనాభా కోసం కొత్త ఆఫర్



**మాస్కో :** కొన్నిసార్లు ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చే పిలుపులు చాలా ఆశ్చర్యకరంగా ఉంటాయి. దేశంలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రకరకాల చర్యలు తీసుకుంటూ ఉంటుంది. అయితే జనాభా తగ్గిపోతుండటం అనేది ఏ దేశానికైనా పెద్ద ఎదురుదెబ్బగా మారుతుంది. అందుకే పెళ్లిళ్లు చేసుకోండి, పిల్లల్ని కనండి అంటూ చాలా ప్రభుత్వాలు.. ప్రజలను ప్రోత్సహిస్తూ ఉంటాయి. ఈ క్రమంలోనే తాజాగా రష్యా ప్రజలకు వ్లాదిమిర్ పుతిన్ ప్రభుత్వం ఇచ్చిన సూచన వింటే షాక్ అవుతారు. రష్యాలో జననాల రేటు పడిపోతుండటంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన పుతిన్ సర్కార్.. ప్రజలకు కీలక సూచన ఇచ్చింది. లంచ్, కాఫీ బ్రేక్‌లలో శృంగారంలో పాల్గొనాలని వింత సూచన చేసింది. ఇప్పుడు ఇదే తీవ్ర చర్చకు దారి తీస్తోంది.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా చేసిన వ్యాఖ్యలు.. ఆ దేశంలో చర్చకు దారితీశాయి. రష్యాలో జననాల రేటు రోజురోజుకూ పడిపోతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన పుతిన్.. సంతానోత్పత్తిని పెంచాలని సూచించారు. ఇందులో భాగంగానే రష్యా ప్రజలు.. పనివేళల్లో భోజన విరామం, కాఫీ విరామాల్లో శృంగారంలో పాల్గొనాలని పేర్కొ?న్నారు. తద్వారా దేశ జనాభా రేటు క్షీణతను తగ్గించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రష్యాలో స్థిరమైన జనాభా కోసం సంతానోత్పత్తి రేటు ఒక మహిళకు 2.1గా ఉండగా.. ఆ దేశంలో ప్రస్తుతం 1.5గా మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ ఈ సూచన చేశారు. అయితే రష్యాలో జనాభా పెరుగుదల ఆవశ్యకతను గతంలో పుతిన్ గుర్తు చేశారు.రష్యా ప్రజల సంరక్షణ అనేది తమ దేశ జాతీయ ప్రాధాన్యత అని పుతిన్ వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా 10 లక్షలకు పైగా యువకులు రష్యాను వీడినట్లు తెలుస్తోంది. ఓవైపు.. సంతానోత్పత్తి రేటు తగ్గడం, మరోవైపు.. యువత దేశాన్ని వీడటంతో పుతిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక రష్యాలో తగ్గుతున్న సంతానోత్పత్తిపై ఆ దేశ ఆరోగ్య మంత్రి డాక్టర్ యెవ్జెనీ షెస్టోపలోవ్ స్పందించారు. చాలా మంది జనం.. పిల్లల్ని కనేందుకు వెనక్కి తగ్గుతున్నారని.. అయితే జీవితం తొందరగా ముగుస్తుందని గుర్తు చేశారు. అందుకే రోజుకు 12 నుంచి 14 గంటలు పని చేసేవారు కూడా తమకు దొరికిన కాస్త బ్రేక్ సమయంలోనైనా సంతానోత్పత్తి పెంచేందుకు సెక్స్‌లో పాల్గొనాలని ప్రజలకు సూచించారు.1999 జూన్‌లో రష్యాలో లక్ష కంటే తక్కువగా జననాలు నమోదు అయ్యాయి. అయితే అంతకుముందు గణాంకాలతో పోలిస్తే అదే కనిష్టం కావడం గమనార్హం. ఇక యూరో న్యూస్ రష్యా యొక్క అధికారిక గణాంకాల ఏజెన్సీ రోస్‌స్టాట్ ప్రకారం.. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి 6నెల్లలో 16వేల కంటే తక్కువ జననాలు నమోదయ్యాయి. మరోవైపు.. జనాభా క్షీణత 18శాతం అదనంగా పెరిగిందని పేర్కొంది. ఈ ఏడాదిలోనే 49వేల మరణాలు సంభవించగా.. అందులో ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగానే అధికంగా మరణాలు సంభవించాయని తెలిపింది

# కేకే కల ఫలించేనా



**కరీంనగర్ :** కే.కే.మహేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో కలిసి జై తెలంగాణ అంటూ గళం విప్పిన లీడర్. రెండు దశాబ్దాలుగా ప్రతిపక్ష నేతగానే కొనసాగుతున్న కేకే మహేందర్‌రెడ్డికి త్వరలో మంచి రోజులు రాబోతున్నాయనే ప్రచారం ఆయన అనుచరుల్లో ఉత్సాహం నింపుతోంది. అటు కే.కే. మహేందర్‌రెడ్డికి కొత్త ఉత్తేజం తెస్తోందంటున్నారు. నాడు ఉద్యమ పార్టీగా పురుడు పోసుకున్న టీఆర్‌ఎస్‌తో పొలిటికల్ కెరీర్ ప్రారంభించిన కే.కే.మహేందర్‌రెడ్డి వరుసగా ఐదుసార్లు అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. రాజకీయ ప్రత్యర్థి కేటీఆర్‌తో ఢీ అంటే ఢీ అన్నట్లు తలపడుతున్న కే.కే.మహేందర్‌రెడ్డిని పట్టు వదలని విక్రమార్కుడిగా చెబుతుంటారు.తొలుత వామపక్ష విద్యార్థి సంఘాల్లో పనిచేసిన కేకే మహేందర్‌రెడ్డి.. 2009లో తొలిసారి అసెంబ్లీకి పోటీ చేయగా, కేవలం 171 ఓట్ల స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోవడం వల్ల కేటీఆర్‌పై స్వతంత్రంగా పోటీ చేసి ఓటమి అంచుల వరకు తీసుకెళ్లారు. ఆ తర్వాత కేటీఆర్ నిలదొక్కుకోవడంతో కే.కే.మహేందర్‌రెడ్డికి గెలుపు పిలుపు అందలేదు. కానీ, ఆయన ఏనాడూ నిరాశ చెందలేదు. కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలుస్తూ.. కేటీఆర్‌తో అలుపెరగని పోరాటం చేస్తూనే ఉన్నారు.ఇప్పుడు పార్టీ అధికారంలో ఉండటంతో కే.కే.మహేందర్‌రెడ్డికి ఏ పదవి ఇస్తారా? అని కాంగ్రెస్ క్యాడర్ ఆసక్తిగా ఎదురుచూస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటికే చాలా మందికి నామినేటెడ్ పోస్టుల్లో నియమించిన పార్టీ? కే.కే.మహేందర్‌రెడ్డిని వదిలేసిందని విమర్శలు ఎదుర్కొంది. అయితే ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామనే హామీతోనే వెయిటింగ్‌లో పెట్టినట్లు తాజాగా ప్రచారం జరుగుతోంది. కొద్దిరోజుల్లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానాల్లో తొలి అవకాశం కే.కే.మహేందర్‌రెడ్డికే ఇస్తారని చెబుతున్నారు.రెండు దశాబ్దాలుగా గెలుపోటములతో సంబంధాలు లేకుండా రాజకీయ పోరు సాగిస్తున్న మహేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని ఆయన వర్గీయులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీ హామీతో మహేందర్‌రెడ్డి కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెబుతున్నారు. రెండు దశాబ్దాలుగా చట్టసభల్లో అడుగు పెట్టాలనే తన ఆకాంక్ష త్వరలో ఫలించే అవకాశం ఉందన్న సమాచారంతో? మంచి రోజులు ఎప్పుడొస్తాయా? అని ఎదురుచూస్తున్నారట? మొత్తానికి కాంగ్రెస్ అధినాయత్వం హామీతో సిరిసిల్ల కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.మొత్తానికి కే.కే.మహేందర్‌రెడ్డి ఎపిసోడ్ కాంగ్రెస్‌లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. రాజకీయల్లో ఫాస్ట్ ట్రాక్‌లో పదవులు పొందిన నేతలు ఎందరో ఉన్నారు? బై పాస్‌లో వచ్చి కుర్చీ మీద కూర్చున్న నేతలు చాలా మంది కనిపిస్తుంటారు. కానీ.. ఏ పదవీ లేకుండా మహేందర్‌రెడ్డి వంటి నేతలు అరుదుగా కనిపిస్తుంటారు.

# గ్రామీణ ఓటర్ జాబితా రూపకల్పనలో సహకరించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, సెప్టెంబర్ -18: గ్రామీణ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటరు జాబితా రూపకల్పనపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. బుధవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో గల అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత మండలాల ఎంపీడీఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 19న మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రామీణ ఓటర్ జాబితా పై సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితాలో ఉన్న అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదుకు సెప్టెంబర్ 21 వరకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ ఓకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటర్ జాబితా రూపకల్పన పై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర భూచయ్య, సిపిఐ పార్టీ ప్రతినిధి టి. సదానందం, తెదేపా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎ.తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి శశి భూషణ్, భారాసా పార్టీ ప్రతినిధి ఉప్పు రాజ్ కుమార్, భాజాపా పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పి.సంపత్ రావు, సిపిఎం పార్టీ ప్రతినిధి ముత్యం రావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధులు శారద రాజ నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ రామగుండం ఇన్చార్జి ఆశ్ పాషా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన సందర్భంగా కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా బుధవారం కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొనే ముందు కోడె మొక్కు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విప్ దంపతులకు కళ్యాణమండపం లో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు. ఆలయ ఈఓ వినోద్ రెడ్డి శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఏ ఈ ఓ బి.శ్రీనివాస్, జి.రమేష్ బాబు ,పర్యవేక్షకులు తిరుపతి రావు ఉన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మ దిన సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం ఘనసన్మానం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారి జన్మ దిన సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ ఏ ఈ ఓ లు బి.శ్రీనివాస్, జి .రమేష్ బాబు లు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు.

# ఓటర్ జాబితా రూపకల్పనలో సహకరించాలి::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -18: గ్రామీణ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటరు జాబితా రూపకల్పనపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కోరారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మీనీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ తో కలిసి గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝలిమాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 260 గ్రామ పంచాయతీల పరిధిలోని 2268 వార్డుల్లో మొత్తం 3 లక్షల 46 వేల 220 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేశామని, ఇందులో గల అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత మండలాల ఎంపీడీఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ ఓకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటర్ జాబితా రూపకల్పన పై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. తంగలపల్లి కేసీఆర్ నగర్ ప్రాంతంలో అధికంగా జనాభా ఓటర్లు ఉన్నందున దానిని ప్రత్యేక గ్రామపంచాయతీ చేసే ప్రతిపాదనను పరిశీలించాలని రాజకీయ పార్టీల పక్షాలు కోరగా, ఇది ప్రభుత్వ పరిధిలోని అంశం అని ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా ఇంచార్జి పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, జడ్పీ డీప్యూటీ సీఈఓ గీతా,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, సెప్టెంబర్-18: ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్య పై ఓదెల మండల హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు,హొ పాఠశాలలో విద్యార్థులు మానిటరింగ్,హొ విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు ఆలస్యంగా హాజరవుతున్నారని ఎటువంటి ఫిర్యాదులు రావద్దని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతి విద్యార్థి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి కనీస విద్య ప్రమాణాలు అందే దిశగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్లంలో చదువడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి విద్య ప్రమాణాలు నేర్చుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, ఏ.ఎం.ఓ. డా.పిఎం షేక్, ఓదెల మండలంలోని పాఠశాలల హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.